తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
సంపుటి : 2 | సంచిక : 274 | బుధవారం | 26 - 02 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 www.telanganamuchatlu.in

## జవాబు చెప్పుకోక మత రాజకీయాలు..

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :



బీజేపీ టీం ఇండియా, కాంగ్రెస్ పాకిస్తాన్ అంటూ కేంద్రమంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాలుగా యువకులకు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఒకటి కూడా బీజేపీ కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు అని చెప్పి జిల్లాకు 200 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. నిరుద్యోగులకు యువకులకు జవాబు చెప్పుకోక మత రాజకీయాలకు బండి సంజయ్ పాల్పడుతున్నారని ఆగ్రహించారు. చెప్పుకోవడానికి అభివృద్ధి లేదని.. సబ్జెక్టు అంతకన్నా లేదన్నారు. అందుకే బండి సంజయ్ నోరు తెరిస్తే హిందూస్తాన్, పాకిస్తాన్, హిందూ, ముస్లిం తప్ప.. ■ మిగతా 6లో..



## ట్రాఫిక్ సమస్యలకు చెల్లు..

హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు :

హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ నియంత్రించేందుకు జీహెచ్ఎంసీ భారీ ప్రాజెక్టును ప్రకటించింది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఏడు స్టీల్ బ్రిడ్జిలు, ఏడు అండర్ పాస్‌లు నిర్మించాలని నిర్ణయిచింది. ఈ అభివృద్ధి పనులను మొత్తం రూ.1,090 కోట్ల అంచనా వ్యయంతో రెండు ప్యాకేజీలుగా విభజించింది. హెచ్-సిటీ ప్రాజెక్టులలో భాగంగా నగరంలోని పలు ప్రధాన రహదారుల్లో ఫ్లై ఓవర్లు, అండర్ పాస్‌లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసింది.కేబీఆర్ పార్క్ చుట్టూ ట్రాఫిక్ అధికంగా ఉంటుంది. ఈ మార్గంలో ప్రయాణించే వారు గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకుంటున్నారు. ఈ సమస్యలను అధికమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేస్తుంది. నగరవాసుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు చర్యలు చేపట్టింది. గత కొన్ని నెలలుగా నగరంలోని ట్రాఫిక్ సమస్యలపై రేవంత్ రెడ్డి సర్కార్ కసరత్తు చేస్తోంది. జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్షలు నిర్వహించి ఏడు స్టీల్ బ్రిడ్జిలు, ఏడు అండర్ పాస్‌ల నిర్మించాలని ఆదేశించారు. హెచ్-సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వీటిని నిర్మించనున్నారుఈ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను ఈ నెల 27 నుంచి మార్చి 24 వరకు దాఖలు చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. టెండర్ దాఖలు చేసిన వారి కోసం మార్చి 10న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రి-బిడ్ సమావేశం నిర్వహించనున్నారు. మార్చి 26వ తేదీన బిడ్ ప్రైజ్ ఓపెనింగ్ చేయనున్నట్టు జీహెచ్ఎంసీ అధికారులు వెల్లడించారు.కేబీఆర్ పార్క్ చుట్టూ రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుండటంతో.. గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోవాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. దీంతో.. ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యను తీర్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నగరంలోని ట్రాఫిక్ సమస్యలపై గత కొన్ని నెలలుగా రేవంత్ రెడ్డి సర్కా?ర్ కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. జీహెచ్ఎంసీ అధికారులతో పలుమార్లు సమీక్షలు నిర్వహించి.. హెచ్-సిటీ ప్రాజెక్టులో భాగంగా ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాల్లో ఏడు స్టీల్ బ్రిడ్జిలు, ఏడు అండర్ పాస్‌ల నిర్మించాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే కేబీఆర్ పార్కు పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గి నగరవాసులకు ఉపశమనం కలుగుతుందని ప్రభుత్వం భావిస్తుంది.ఇప్పటికే నగరంలో ట్రాఫిక్ రద్దీగా ఉండే చాలా ప్రాంతాల్లో భారీ.. ■ మిగతా 6లో..



## ఒబేసిటీ నియంత్రణ కోసం 10 మంది

న్యూఢిల్లీ, తెలంగాణ ముచ్చట్లు :

ఒబేసిటీ(ఊబకాయం, స్థూలకాయం) పెద్ద ఆరోగ్య సమస్యగా మారిందని ప్రధాని మోదీ అన్నారు. 2022లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 250 కోట్ల మంది అధిక బరువుతో బాధపడుతున్నట్లు డబ్ల్యూహెచ్ఓ(వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్) నివేదికలు చెబుతున్నాయని వివరించారు. అలాగే ఇండియాలో కూడా ఎనిమిది మందిలో ఒకరు అధిక బరువుతో బాధపడుతున్నారని, ఈ సమస్య నుంచి అధిగమించాలని ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్ కార్యక్రమంలో పిలుపునిచ్చారు. తినే ఆహారంలో నూనె వాడకాన్ని తగ్గించడంపై కూడా మోదీ మాట్లాడారు. దీన్ని ఒక ఉద్యమంలా కొనసాగించేందుకు ఓ 10 మంది ప్రముఖులను నామినేట్ చేశారు.అధిక బరువు సమస్యను నివారించడం, ఆహారంలో నూనె వాడకం తగ్గించడంపై అవగాహన కల్పించడమే కాకుండా, దానికి అసరమైన జాగ్రత్త చర్యలు తీసుకునేంటూ ఈ మూమెంట్‌ను మరింత ముందు తీసుకెళ్లేందుకు ప్రధాని పది మందిని నామినేట్ చేస్తూ ఎక్స్ వీడియో పోస్ట్ చేశారు. "నిన్నటి మన్‌కీ బాత్‌లో చెప్పినట్లుగా.. ఊబకాయంపై పోరాటాన్ని బలోపేతం చేయడానికి, ఆహారంలో నూనె వినియోగాన్ని తగ్గించడంపై అవగాహన కల్పించడానికి నేను ఈ వ్యక్తులను నామినేట్ చేయాలనుకుంటున్నాను. మన ఈ ఉద్యమం మరింత పెద్దదిగా మారేందుకు ఒక్కొక్కరు మరో పది మందిని నామినేట్ చేయాలని కూడా కోరుతున్నాను" ప్రధాని మోదీ ట్వీట్‌చేశారు. అయితే మోదీ నామినేట్ చేసిన వారిలో మహీంద్ర గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహీంద్ర, భోజ్‌పురి నటుడు, గాయకుడు, బీజేపీ నేత నిరహువా(దినేష్ లాల్ యాదవ్), అథ్లెట్ మనూ భాకర్, వెయిట్‌లిఫ్టర్ మీరాబాయ్ చాను, మలయాళ నటుడు మోహన్‌లాల్, ఇన్ఫోసిస్ కో ఫౌండర్ నందన్ నీలెకని, జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, నటుడు మాధవన్, సింగర్ శ్రేయా ఘోషల్, సుధా మూర్తి ఉన్నారు.ఎందుకు మోదీ ఈ ఉద్యమం మొదలుపెట్టారంటే.. ఊబకాయం తెలియకుండానే అనేక మంది జీవితాలను క్లిష్టం చేస్తుంది. ఊబకాయం శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోవడం, మధుమేహం, గుండె ■ మిగతా 6లో..

## ఎస్సీ వర్గీకరణ చేసే వరకు అప్రమత్తంగా ఉందాం..

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :



అందరికీ న్యాయం జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేసేంత వరకు మాదిగ జాతి అప్రమత్తంగా ఉండాలని, ప్రజల్లోకి వెళ్లి అన్ని విషయాలను వివరించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. తమకు రావలసిన న్యాయమైన వాటా కోసం మరో పోరాటానికి సిద్ధంగా ఉండాలని కోరారు. సికింద్రాబాద్ బాలంరాయిలోని డ్రీమ్‌ల్యాండ్ గార్డెన్‌లో సోమవారం జరిగిన ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత, హేతుబద్ధత పూర్తిగా లోపించిందని అన్నారు.అన్ని కులాల్లో అసంతృప్తి నెలకొని ఉందని, అందుకే అందరికీ న్యాయం జరిగేలా ఎస్సీ వర్గీకరణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. మాలలు మినహా ఎస్సీ వర్గీకరణను ఎస్సీలలోని మిగతా 58కులాలు కోరుతు న్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నివేదికను పూర్తిగా అధ్యయనం చేయకుండానే ఎస్సీ వర్గీకరణను ఆమోదించిందని అన్నారు. అశాస్త్రీయంగా ఉన్న వర్గీకరణలో తప్పులను, లోపాలను సవరించి, అందరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ ఎంపీ వెంకటేష్ నేత, బీసీ నేత డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, సయ్యద్ ఇస్మాయిల్, హెూలియా దాసరి రాష్ట్ర అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 2న వనపర్తికి సీఎం రేవంత్ రెడ్డి..!

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:



వచ్చే నెల మార్చ్ 2వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వనపర్తి నియోజకవర్గానికి రానున్నట్లు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో మంగళవారం నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ముఖ్యమంత్రి రాక సందర్భంగా వనపర్తిలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ప్రతిపాదనలను వారు ముఖ్యమంత్రి కి అందజేశారు. ముఖ్యమంత్రి రాకతో వనపర్తిలో దాదాపు 1000 కోట్ల రూపాయలకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరగనున్నట్లు వారు పేర్కొన్నారు.



## గవర్నర్‌ను కలిసిన విద్యార్థులు

- పీఎం శ్రీ ఎక్స్ క్లూజివ్ విజిట్‌లో భాగంగా రాజ్ భవన్ సందర్శన
- కిచెన్ గార్డెన్ విధానాన్ని అభినందించిన రాష్ట్ర గవర్నర్

ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:

మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు మంగళవారం రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిశారు.పీఎం శ్రీ పథకం క్రింద ఎక్స్ ప్లోజివ్ విజిట్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజల ప్రోద్బలంతో రాజ్ భవన్‌ను విద్యార్థులు సందర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అమలు అవుతున్న కిచెన్ గార్డెన్స్ .. ■ మిగతా 6లో..


## సొరంగ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలి..

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :



ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదంపై జ్యుడిషియల్ కమిషన్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఒకవైపు సహాయక చర్యలను మరింత వేగవంతంగా కొనసాగిస్తూనే జరిగిన ప్రమాదంపైన అందుకు బాధ్యులైన వారిపైన విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రాజెక్టుల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నాయి. తాజా ఎస్ఎల్‌బీసీ సొరంగ ప్రమాదం వల్ల ప్రభుత్వానికి వందల కోట్ల రూపాయల ఆర్థిక నష్టం జరిగింది. ఇంతకు ముందు సుంకిశాల, పెద్దవాగు ప్రమాదాలు జరిగినప్పుడు కూడా ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తు చేయలేదు, బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఈ ప్రమాదాలపై హైకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో న్యాయ కమీషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి. గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ నేతలు, ముఖ్యమంత్రి సహా, అనేక అంశాలపై న్యాయ కమీషన్‌ల ఏర్పాటు కోసం డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అనేక న్యాయ కమీషన్‌లు ఏర్పాటు చేశారని కేటీఆర్ గుర్తు చేశారు.తాజా ప్రమాదాలపై న్యాయ కమీషన్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని మేము మా పార్టీ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. కేంద్ర ప్రభుత్వ సహాయంతో ఆర్మీ, ఇతర సంస్థల సహాయంతోఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న వారిని వెంటనే వెనక్కి తీసుకువచ్చేలా ప్రభుత్వం మరింతగా కృషి చేయాలని కేటీఆర్ పేర్కొన్నారు.

## వృద్ధాశ్రమం



ఆదికాల ఆచారాలని అంతమొందిస్తూ
ఉపాధికోసం విదేశాలకు బయలెలుతూ
కన్నతల్లి చనుబాలను త్రోసివేస్తూ
పోతపాలవెంట పరుగులు తీస్తూ
పుట్టిస్తున్నారు పుట్టగొడుగుల్లా వీధికొక్క వృద్ధాశ్రమం
రెక్కల మాటున దాగి ఆహారం ఆరగిస్తూ
రెక్కలొచ్చిన వెంటనే ఒంటరోల్లని చేస్తూ
తిండి పెట్టడానికే తీరిక లేదంటూ
భరించలేని భారమయ్యారంటూ
అమ్మయ్యల బాగోగులు చుడలేమంటూ
డబ్బిచ్చి నెట్టేస్తూ నేటిజనం కట్టేస్తున్నారు వృద్ధాశ్రమం
మఱ్ఱి తరువు ఊడలన్నీతరలిపోతూ
కుటుంబ వ్యవస్థే విచ్చిన్నపోతూ
సాంకేతిక మాధ్యమాల వెంట పరుగులు తీస్తూ
కాలం మారుతున్నకొద్ది కాసుకే విలువనిస్తూ
అమ్మేసుకుంటున్నారు అమ్మానాన్నల ప్రేమని వృద్ధాశ్రమాల్లో

-రచయిత: కంచెర్ల ఫణీంద్ర

# తలనొప్పిగా మారుతున్న రాజా సింగ్..?

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కాంట్రవర్సీ స్టేట్‌మెంట్లతో రాష్ట్ర బీజేపీ ప్రతిష్టని మరింత మసకబారుస్తున్నారని ఆ పార్టీ వర్గాలు లబోదిబో మంటున్నాయి. రాజాసింగ్‌ను పార్టీ నుంచి తప్పించాలని చూస్తున్నారన్న అనుమానం వచ్చే లోపే ఆయన మరో బాంబ్ పేల్చేస్తున్నారు. పార్టీ కార్యకలాపాలకు రాజసింగ్ తనకి తానుగా దూరంగా ఉంటున్నారని అనుకునే లోపే ఆ బీజేపీ కార్యక్రమాలపై, రాష్ట్ర నాయకత్వ తీరుపై ఆయన దుమ్మెత్తి పోస్తున్నారు. నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటూ బతికేస్తా అంటూనే ఆ పార్టీ నేతలపై విరుచుకుపడుతున్నారు. చిల్లర రాజకీయాలకు దూరంగా వెళ్లి నా హిందూ ధార్మిక కార్యక్రమాలు నిర్వహించుకుంటానని చెప్తూనే.. ఆ పార్టీ ఆ పార్టీ నాయకత్వం వ్యవహరిస్తున్న తీరుపై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఉన్నది ఉన్నట్లు మాట్లాడితే ఉలిక్కి పడతారన్నట్టు రాజా సింగ్ చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని పరిస్థితుల్లో రాష్ట్ర నాయకత్వం తేలు కుట్టిన దొంగలా మిగిలిపోతుంది. ప్రతిసారి రాజా సింగ్ సంధిస్తున్న ప్రశ్నలకు, చేస్తున్న విమర్శలకు సమాధానాలు చెప్పలేని రాష్ట్ర నేతలు రాజా సింగ్‌ను శత్రువులా చూస్తున్నారన్న టాక్ వినిపిస్తుంది. రాజాసింగ్ దూకుడుని అడ్డుకోలేకపోతున్న రాష్ట్ర నాయకత్వం ఆయనకు పార్టీ పరంగా పూర్తిస్థాయిలో చెక్ పెట్టేయాలనే యోచనలో ఉందంట. ఆ క్రమంలో రాజాసింగ్ పార్టీలో ఉన్నా లేకున్న ఒకటే అన్న భావనలో రాష్ట్ర నాయకత్వం ఉందనే అనుమానాలు సైతం వ్యక్తమవుతున్నాయి. గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ సంస్థాగతంగా జరుగుతున్న పార్టీ వ్యవహారాలపై కూడా సోషల్ మీడియా వేదికగా విమర్శలు చేస్తున్నారని.. అందుకే ఆయనకున్న సోషల్ మీడియా ఎకౌంట్లు కూడా నిషేధించారంటున్నారు. తాజాగా రాజాసింగ్ సోషల్ మీడియా ఖాతాపై మెటా



నిషేధం విధించింది. ద్వేషపూరిత ప్రసంగాలు, మతపరమైన ప్రదర్శనలకు సంబంధించి ఆయన పోస్టు చేసిన వీడియోలను తొలగించింది. రాజాసింగ్ 2024వ సంవత్సరంలో ఫేస్‌బుక్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ ఖాతాల్లో విద్వేష పూరిత ప్రసంగాలు చేశారని ఇండియా హేట్ ల్యాబ్ నివేదిక వెల్లడించిందిరాజాసింగ్ పాల్గొన్న రాజకీయ ర్యాలీలు, ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, మతపరమైన ఊరేగింపులు, నిరసన ప్రదర్శనలు, జాతీయ వాద ర్యాలీల వీడియోలను అధ్యయనం చేసి అవి ద్వేషపూరితమైనవని నిర్ధారించింది. దీంతో బీజేపీ ఎమ్మెల్యే రాజా సింగ్‌కు సంబంధించిన సోషల్ మీడియా ఖాతాలను ఐటీ దిగ్గజ సంస్థ మెటా తొలగించింది. ప్రమాదకరమైన వ్యక్తులు, సంస్థల ఖాతాలను మెటా స్తంభింప చేసి, వారి పోస్టులను తొలగిస్తుంటుంది. ఫేస్‌బుక్ లో రాజాసింగ్ కు చెందిన 495 ద్వేషపూరిత ప్రసంగ వీడియోలు, యూట్యూబ్‌లో 211 వీడియోలను మెటా తొలగించింది. అయితే తనను, తన హిందుత్వవాదాన్ని ధైర్యంగా ఎదుర్కోలేకే పార్టీలో కొన్ని పెద్ద తలకాయలు తన సోషల్ మీడియా అకౌంట్లు రద్దు చేయించాయని రాజాసింగ్ ఆరోపిస్తున్నారు. ఆ క్రమంలో రాజా సింగ్ వర్సెస్ పార్టీ నాయకత్వం మధ్య పంచాయితీ మరింత పీక్ స్టేజ్ కి చేరిందనే చర్చ జోరుగా సాగుతోంది. అంతేకాదు పార్టీలో రాజాసింగ్ ను పక్కన పెట్టాలని చూస్తున్న ఆ పెద్ద తలకాయలు ఎవరనేది ఇంట్రస్టింగ్‌గా మారింది. అయితే రాష్ట్ర బీజేపీ నాయకత్వంపై గత కొన్ని రోజుల నుంచి రాజాసింగ్ చేస్తున్న తిరుగుబాటుకు ప్రజల్లోనూ మద్దతు పెరుగుతోంది. అంతేకాదు ఇటు పార్టీ వర్గాల్లోనూ మద్దతు పెరుగుతుండటంతో పార్టీలో ఇంకొందరు కూడా తిరుగుబాటుకు సిద్దమవుతున్నారా? అన్న చర్చ మొదలైంది.

రాజాసింగ్ పంచాయితీ పార్టీలో సంస్థాగతంగా రచ్చ రేపుతుంటే, మరోపక్క పార్టీ సంస్థగత ఎన్నికలు, రాష్ట్ర పార్టీ అధ్యక్ష పదవి, ఎమ్మెల్సీ ఎన్నికలు బీజేపీలో మరింత హీట్ పెంచుతున్నాయి. ఒకవైపు పార్టీలో రాజాసింగ్ పంచాయితీని చక్కబెట్టాలా..? సంస్థగత ఎన్నికలపై ఫోకస్ పెట్టాలా..? అధ్యక్ష రేసులో కొత్త పాత నేతల మధ్య నడుస్తున్న వార్‌ను చల్లార్చలా..? లేక జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుపై దృష్టి పెట్టాలా అనేదానిపై అధిష్టానం తర్జన భర్జన పడుతోందంట. అలా బీజేపీలో ఎవరి గోల వారిది అన్నట్లు తయారైతే.. బీజేపీలోకి వలస వచ్చి పదవుల్లో ఉన్న నేతలు తమ వాయిస్ గట్టిగా వినిపిస్తున్నారు. కొత్త నేతలు పదవులకు పనికిరారా, ప్రచారానికి మాత్రమే పనికొస్తారా..? ఎన్నికల్లో సర్వ శక్తులు ఒడ్డి గెలిచాక ఇలాంటి అవమానాలకు గురి చేయడం సరికాదని, అయా నేతల వర్గాలు బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఒకవైపు గెలిచామనే సంతృప్తి కన్నా పదవులకు అర్హులు కాదని నేతలు చేస్తున్న వాఖ్యలపై కొత్త నేతల అనుచరులు అసహనంతో కనిపిస్తున్నారు. ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవడం తప్పు కాదని.. అయితే సంస్థాగత వ్యవహారాలకు సంబంధించి బహిరంగంగా మాట్లాడమేంటని బీజేపీలో పుట్టి పెరిగిన నేతలపై ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు ఫైర్ అవుతున్నారు. తాజాగా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్య నేతలు, ఆయా జిల్లాల ఇన్చార్జి లు, కొత్తగా ఎన్నికైన అధ్యక్షులతో సమావేశమైన బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ సునీల్ బన్సల్ ఒక్కొక్కరికి గట్టిగానే ట్రీట్మెంట్ ఇచ్చినట్టుగా తెలుస్తోంది. సంస్థాగత ఎన్నికలు, పార్టీలో జరుగుతున్న పరిణామాలు, నేతల మధ్య పెరుగుతున్న విభేదాలపై అసహనం వ్యక్తం చేశారంట. ఎవరికి ఎవరూ బాస్‌లు కాదు.. ఓవర్ కాన్ఫిడెన్స్‌తో పార్టీ లైన్ క్రాస్ చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని గట్టిగానే వార్నింగ్ ఇచ్చారంట. ఇదంతా చూస్తూ రాష్ట్ర కమల దళంలో జరుగుతున్న అంతర్గత, బహిరంగ కుమ్ములాటలకు అధిష్టానం ఇస్తున్న ట్రీట్మెంట్ లు ఏ మాత్రం సరిపోవడం లేదని కేడర్ పెదవి విరుస్తోంది. మరి ఎలాగైన రచ్చ గెలవాలని చూస్తున్న బీజేపీ ఇంటిని ఎప్పటికి చక్కపెట్టుకుంటుందో చూడాలి.

# వలసవాదులతో పార్టీని నడిపితే భవిష్యత్తులో పార్టీకి మనుగడ ఉండదు

- నీళ్లు తాగి పార్టీకి పని చేశాం, ఖజానా ఆశించి పనిచేయలేదు
- చిన్నా రెడ్డి ని విమర్శిస్తే పదవులు రావు ప్రజా ఆశీస్సులతో పదవులు వస్తాయి
- జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్

**వనపర్తి , తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మీడియా సమావేశం ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న రోజు పీసీసీ రేవంత్ రెడ్డి ఏఐసీసీ ఏ కార్యక్రమం చేపట్టాలని ఆదేశించిన ఎక్కువ మొత్తంలో కార్యక్రమాలను నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి బలం చేకూర్చామని అన్నారు. మాజీ పార్లమెంట్ సభ్యులు జైపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఒక పినిక్ పక్షి మాదిరిగానే జీవం పోసుకుంటుందని పదేపదే అనేవారని గుర్తు చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో చిన్నారెడ్డి జోడోయాత్ర, వరంగల్ డిక్లరేషన్, గ్రామ కమిటీలు మండల కమిటీలు వేస్తూ నియోజకవర్గంలో ఒక్కొక్క ఇల్లు నాలుగు సార్లు తిరిగి పార్టీ కి క్యాడర్ ని నిలబెట్టి గెలుపు గ్రాఫ్ ను పెంచారని ఆ గ్రాఫ్ తోనే మెగా రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. నిన్న ప్రెస్‌మీట్‌లో గోపాల్ పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి చిన్నారెడ్డి పై అనుచిత వ్యాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. 2006 సంవత్సరంలో జరిగిన ఎంపిటిసి ఎన్నికల్లో మండల కేంద్రంలో గల 16 ఎంపీటీసీల్లో 8 కాంగ్రెస్ 8 టిడిపి పార్టీ గెలిచాయి ఆ సమయంలో చిన్నారెడ్డి ప్రత్యేక చొరువతో గోపాల్పేట్ ఎంపీపీ గా ప్రభావతిని చేశారని గుర్తు చేశారు. సత్య శిలా రెడ్డి సర్పంచ్‌గా పోటీ చేసే సమయంలో ఆయనకు పోటీగా సుధాకర్ రెడ్డి పోటీ చేశారు . అప్పుడు సత్యశిలా రెడ్డి చిన్నారెడ్డి దగ్గరికి వచ్చి నేను ఎలాగైనా సర్పంచ్‌గా గెలవాలే సహకరించండి అన్నగారు అని ప్రాధేయపడితే సుధాకర్ రెడ్డి లోక్ నాథ్ రెడ్డి కి దగ్గరి బంధువు కావడంతో చిన్నారెడ్డి లోక్ నాథ్ రెడ్డి తో మాట్లాడి సుధాకర్ రెడ్డినీ విత్ డ్రా చేయించారు. కాబట్టే ఆరోజు సర్పంచిగా గెలిచారని గుర్తు చేశారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వెళ్లేవారు చిన్నారెడ్డి గురించి విమర్శించే స్థాయి కాదని హెచ్చరించారు. వనపర్తిలో కొందరు నాయకులు ఎవరి మెప్పు కోసం విమర్శిస్తున్నారో ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. ప్రభావతి కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో ఎక్కడికి వెళ్లారు. ఈరోజు అధికారంలో ఉందని ఇక్కడ ఉన్నారు. రేపు ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి వెళ్తారని అన్నారు. చిన్నారెడ్డి ఒకే ఒక పార్టీ నమ్ముకొని బతుకుతున్నారని మీ తీరుగా ఖజానా ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లే రకం కాదని హెచ్చరించారు. నోరు ఉందని ఏది పడితే అది మాట్లాడటం పద్ధతి కాదని స్థాయి దాటి మాట్లాడితే సహించమని హెచ్చరించారు. గోపాల్ పేట్ మాజీ జెడ్పిటిసి రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..

22వ తేదీ నా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలో భాగంగా గోపాల్ పేట్ మండల పోలికపహడ్‌లో మార్కెట్ యార్డ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసే సందర్భంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి గోపాల్ పేట్ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మిస్తే అన్ని వసతులు ఉంటాయని సూచించారు. మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నిర్మిస్తే మండల కేంద్రం అభివృద్ధి చెందుతుందని



దానికోసమే చిన్నారెడ్డి ప్రయత్నించారని దాని తప్పుగా చిత్రీకరిస్తూ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని తప్పుడు రాతలు రాస్తూ తప్పుడు సంకేతాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోపాల్ పేట్ మాజీ ఎంపీపీ ప్రభావతి వదిన చిన్నారెడ్డిని కించపరుస్తూ మాట్లాడటం నచ్చలేదని వదిన గారు చిన్నారెడ్డి సార్‌కు క్షమాపణలు చెప్పాలని అన్నారు. ప్రభావతి చరిత్ర అందరికీ తెలుసని హైదరాబాదులో చేసిన తప్పుడు పనులకు ఊర్లో వచ్చి బతుకుతున్నారని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వలస వెళ్లేవారు. మీరా చిన్నారెడ్డిని విమర్శించేది.

ఆయన పుట్టుకతో కాంగ్రెస్ వాది అలాంటి వ్యక్తి గురించి తప్పుగా మాట్లాడితే ఎవరు సహించమని హెచ్చరిం చారు. రేవల్లిలో క్రషర్ లో ప్రభుత్వం భూమిలో ఉన్న రాయిని వాడుకుంటూ లాభాలు గడిస్తున్నారని ఇప్పుడు అలాంటి పనులు సులభంగా ఉండటానికి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని విమర్శించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అధికారంలో ఉన్న సమయంలో నాకు మంచి రాజకీయ అవకాశాలు కల్పిస్తానని ఎలాంటి ఆఫర్స్ ఇచ్చిన నిజాయితీ గల నాయకులతో ఉంటానని ఎలాంటి ఆఫర్ లకు లొంగకుండా చిన్నారెడ్డి తో కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని అన్నారు. చిన్నా రెడ్డి ని విమర్శించే స్థాయి మీది కాదని ప్రభావతినీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కోట్ల రవి ,వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్, వనపర్తి పట్టణమున్సిపల్ వైస్ చైర్మన్ బి .కృష్ణ, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు సమ్మద్, సేవాదళ్ అధ్యక్షుడు జానకి రాములు, వనపర్తి మండల అధ్యక్షుడు నారాయణ, మహిళా నాయకురాలు జయమ్మ, చిట్టెమ్మ, లీలావతి,సీనియర్ నాయకులు చీర్ల జనార్ధన్, బాబా, జిల్లెల ప్రవీణ్ రెడ్డి,ఆవుల చంద్రశేఖర్, నాగార్జున, ఎంపీటీసీ రాములు, చిన్నారెడ్డి, వెంకట్రావు గౌడ్, రాజశేఖర్ రెడ్డి, ఎంపిటిసి శేఖర్, మార్చ నాగరాజు, గట్టు దయాకర్, నాగన్న గౌడ్,నాయుడు, బుచ్చిరెడ్డి, గట్టు రమేష్, ధర్మారెడ్డి ,అబ్దుల్లా, లక్ష్మణ్ ,విజయ్,

## మహాశివరాత్రి శుభాకాంక్షలు
# తెలిపిన మంత్రి తుమ్మల

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:** తెలుగు ప్రజలు అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల తెలుగు ప్రజలు అత్యంత విశ్వాసంగా భావించే ఈ మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని తెలుగు ప్రజలు అందరికీ రాష్ట్రమంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు తన శుభాకాంక్షలు తెలియజేశారు శివ పార్వతిల కళ్యాణాన్ని పురస్కరించుకొని ఘనంగా జరుపుకునే ఈ పండగ అని ఆ పరమశివుని ఆశీర్వాదం ప్రజలు అందరికీ ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నారని మంత్రి తుమ్మల తన సందేశంలో పేర్కొన్నారు




## రాచమళ్ళ కు నివాళి అర్పించిన ఎంపి ఆర్.ఆర్.ఆర్.!

- పాఠాలు నేర్పిన గురువు కృష్ణమూర్తి:మువ్వా..!



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:** మాజీ సర్పంచ్ రాచమళ్ళ కృష్ణమూర్తి ఆశయాల సాధనకు కృషి చేయాలని ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి అన్నారు. మంగళవారం సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో రాచమళ్ళ గృహానికి వెళ్లి కృష్ణమూర్తి చిత్రపటానికి పుష్పాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సంతాప,సానుభూతి తెలిపారు. ఆర్. ఆర్. ఆర్. తో పాటు ఇరిగేషన్ శాఖ ఛైర్మన్ మువ్వా విజయబాబు,మానస నాని,మట్టా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. మువ్వా విజయబాబు మాట్లాడుతూ ఎందరికో పాఠాలు చెప్పిన గురువు కృష్ణమూర్తి అని కొనియాడారు.



## బీసీ సమాజ్ వనపర్తి జిల్లా కన్వీనర్‌గా
# పలుస శ్రీనివాస్ గౌడ్

**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:** బీసీ సమాజ్ వనపర్తి జిల్లా కన్వీనర్ గా పలుస శ్రీనివాస్ గౌడ్ ని నియమించడం జరిగింది..ఈరోజు బీసీ సమాజ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు సంగెం సూర్యారావు నుండి నియామక పత్రం అందించడం జరిగింది. బీసీ బావ జాల వ్యాప్తికి వనపర్తి జిల్లా మొత్తం కృషి చేసి భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు గెలుపే ధ్యేయంగా పనిచేస్తానని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ నియామక కార్యక్రమంలో బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ సాగర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ





**వనపర్తి ,తెలంగాణ ముచ్చట్లు:** పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలో ప్రాథమిక కొన్నత పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయుల పాత్ర స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఎంఈఓ గా చందన్న, గెజిటెడ్ ఉపాధ్యాయుడుగా జయప్రతాప్ గౌడ్, ఉపాధ్యాయులు చక్కగా విధులు నిర్వహించారు. స్వయం పరిపాల దినోత్సవం పరిష్కరించుకొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుల వృత్తిలో పనిచేసి దేశానికి గొప్ప పేరు తెచ్చారు అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పది భవిష్యతూలో దేశ అభివృద్ధికి సమాజానికి మంచి ఉన్నత సేవలు అందించాలని అభినందనలు తెలియజేశారు. అంగన్వాడి కేంద్రంలో చిన్నారులు ఉపాధ్యాయులుగా నిర్వహించి చాలా చక్కటి విద్యను బోధిస్తూ అందరిని తిలకించారు ఆకట్టుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల స్వాతి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి ఉన్నత చదువులు చదువుకొని వివిధ స్థాయిలకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యాతినిలు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో విజినరీ జూనియర్ లైన్మెన్
# కోచింగ్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:** నగరంలో ప్రారంభమవుతున్న విజినరీ జూనియర్ లైన్మెన్ కోచింగ్ వాల్ పోస్టర్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆవిష్కరించారు. మంగళ వారం ఆయన స్వగృహంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సత్తుపల్లిలో ఏర్పాటు చేస్తున్న ఈ కోచింగ్ ద్వారా ఐటీఐ, ఈటీ కోర్సులు పూర్తి చేసిన అభ్యర్థులు ఉద్యోగ అవకాశాలు పొందాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు మెరుగైన శిక్షణ అందించాలంటూ మేనేజ్మెంట్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, విజనరీ కోచింగ్ మేనేజ్మెంట్ సభ్యులు, సీపీఐ నేత దండు ఆదినారాయణ పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో ఖమ్మం ఎంపీ రామ సహాయం
# రఘురాం రెడ్డి పర్యటన

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి జిల్లాలో మంగళవారం పర్యటించను న్నారు. వైరా, సత్తుపల్లి నియోజక వర్గాల్లో పలు శుభ కార్యాలకు హాజరవుతారు. పలు కుటుంబాలను పరామర్శిస్తారు. అలాగే.. ప్రైవేట్ కార్యక్ర మాల్లో పాల్గొంటారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతిని ధులు.. ఈ కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా ఎంపీ క్యాంపు కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.



# ఉపవాసాలతో సహనం సదాచారం అలవడుతాయి

**-జేఐహెచ్ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఇష్రత్ భాను**



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పరోపకారం అలవర్చుకునేందుకు రమజాన్ నెల ఉపవాసాలు శిక్షణ ఇస్తాయని జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఇష్రత్ భాను అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ ఖమం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అధ్యక్షతన మంగళవారం స్థానిక ఉర్దు ఘర్ షాదీఖానాలో నిర్వహించిన రమజాన్ నెల స్వాగత సమావేశంలో ఆమె మాట్లాడుతు దివ్యఖుర్ఆన్ సమస్త మానవాళికంతటికి మార్గదర్శక గ్రంథమన్నారు. దైవుని అభీష్టం, మానవుని జీవన విధానం తెలియజేసే పవిత్ర గ్రంథమే దివ్వ ఖుర్ఆర్. అల్లాహ్ ఆదేశాలు బోధనలు లోకానికి అందించిన అధ్యాత్మిక సారం. ఖుర్ఆన్ అంటే పఠించే గ్రంథం. ఈ మాసంలో అధికంగా ఖుర్ఆన్ ఏకాగ్రతతో అర్థం చేసుకుంటూ పఠించాలి దైనందిన కార్యక్రమాలకు తక్కువ సమయాన్ని కేటాయిస్తు మిగిలిన కాలమంతా దైవనామ స్మరణ, ఖుర్ఆన్ పఠన ఆరాధనల్లో గడపాలని అన్నారు. ప్రకృతి వనరులైన గాలి,

నీరు, సూర్యరశ్మి ఏవిధంగా మానవాళి సొంతమో ఖుర్ఆన్ గ్రంథమూ అందరి సొంతమని, ఇది ఏ ఒక్కరి సొత్తూ కాదని ఆయన అన్నారు. జీవితంలో ఎన్ని కష్టాలు నష్టాలు, బాధలు వచ్చినా సహనంతో ఓర్చుకునే గుణాన్ని మానసిక దృఢత్వాన్ని రంజాన్ నెల శిక్షణ ఇస్తుందని అన్నారు. జమాఅతె ఇస్లామీ హింద్ మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫహీం సుల్తానా మాట్లాడు తూ రమజాన్ మాసం అందరికి శుభాలు. క్రమశిక్షణ, సహనం, దాతృత్వాల కలయికే రమజాన్ నెల అన్నారు. ఉపవాసాల ప్రత్యేకత, జకాత్ ప్రాముఖ్యత గురించి ముస్లిం మహిళలందరికి అవగాహన ఉండాలన్నారు. రంజాన్ నెలలో ఉపవాసం ఉంటు గర్వం, ఈర్ష్య, చాడీలు చెప్పడం, అసత్యాన్ని పలకడం, అసత్యాన్ని ఆచరించడం మాననివారు ఉపవాసం పాటిస్తున్నట్లు కాదన్నారు. అందుకే ప్రతి వ్యక్తి భక్తిశ్రద్ధలతో ఉపవాసం పాటించాలని అన్నారు. రంజాన్ నెలలో ఉపవాసాలు ఉంటూ ఏ విధంగా అయితే సత్కార్యాలు ధానధర్మాలు చేస్తున్నాము మిగతా కాలంలో కూడా అలాగే ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్, ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ, ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ సభ్యులు సైదా బాను, సీమ అతహర్, షాహెదా సుల్తానా, అఫ్రోజ్, హాజిరా,నూరీ అఫ్సా,నస్రీన్,షాజియా, సమి నా, అయిషా, సుమయ్య ఫర్జానా, సీమా, ఫైజా,నాజియా, జహెరా, ఫాతిమా, పాల్గొన్నారు.







## ధర్మసాగర్ బాలుర పాఠశాలలో ఫంక్షనల్ లిటరసీ, న్యూమరికల్ లిటరసీపై ప్రత్యేక ఉత్సవాలు

**ధర్మసాగర్, ఫిబ్రవరి 25, న్యూస్10 :**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన డాక్టర్ అబ్దుల్ కలాం టీచింగ్-లెర్నింగ్ సెంటర్‌లో ఫంక్షనల్ లిటరసీ, న్యూమరికల్ లిటరసీ అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గత రెండు సంవత్సరాలుగా కొనసాగుతున్న బోధన, అభ్యసన ప్రక్రియను భాగస్వామ్యం చేస్తూ తెలుగు, ఆంగ్ల భాషా పఠనోత్సవం, లిఖితోత్సవం, గణితోత్సవం వంటి ప్రతిభా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంప్లెక్స్ సహాయ కార్యదర్శి రవీందర్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు. ప్రారంభ సమావేశంలో కాంప్లెక్స్ ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు ధర్మప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి క్రియాత్మక సంఖ్యా, అక్షరాస్యత ఎంతో అవసరమని అన్నారు. రోజువారీ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి చదవడం, రాయడం, లెక్కించడం వంటి నైపుణ్యాలు విద్యార్థులకు దోహదపడతాయని చెప్పారు. పాఠశాలలో అభ్యసన వాతావరణాన్ని మెరుగుపరిచేందుకు వినూత్న వ్యూహాలను అమలు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమాన్ని పరిశీలించేందుకు మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ పాఠశాలకు విచ్చేసి విద్యార్థులతో మాట్లాడారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

**విజేతల వివరాలు:**

తెలుగు ఉత్సవం:
కార్తీక (బీసీ కాలనీ, ముప్పారం), సింధుజ (నారాయణగిరి), అభి (రాపాకపల్లి), నక్షత్ర (ముప్పారం).

ఆంగ్ల ఉత్సవం:
విలక్షణ (గర్ల్స్, ధర్మసాగర్), వర్షిత (నారాయణగిరి), అపూర్వ (బాయ్స్, ధర్మసాగర్), అభి (రాపాకపల్లి).

తెలుగు లిఖితోత్సవం:
సింధుజ (నారాయణగిరి), అభి (రాపాకపల్లి), జెన్నిఫర్ (దేవనూర్ హరిజనవాడ).

ఆంగ్ల లిఖితోత్సవం:
అద్విత (ఎల్కుర్తి), విలక్షణ (గర్ల్స్, ధర్మసాగర్), అరవింద్ (రాపాకపల్లి).

గణితోత్సవం:
సాయి చరణ్ (ముప్పారం), నిత్యశ్రీ (గర్ల్స్, ధర్మసాగర్), భరత్ (ఉనికిచర్ల). కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాయాలి

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
గిరిజన విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో వేసే మొదటి అడుగు ప్రారంభం అయ్యేది పదవ తరగతిలో పొందిన మార్కుల తోటే ఆధారపడి ఉన్నందున శ్రద్ధగా చదివి పరీక్షలు బాగా రాసి అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడే మీరు పడ్డ కష్టానికి ఫలితం దక్కుతుందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. పాల్వంచ మండలం లోని ఉల్వనూరు గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి పదో తరగతి విద్యార్థినిలతో కలిసి ఇంగ్లీష్ సబ్జెక్టు సంబంధించిన పాఠ్యాంశాలను తరగతి గదిలో కూర్చుని పరిశీలించారు. అనంతరం పదో తరగతి విద్యార్థినిలతో ప్రత్యేకంగా సమావేశమై పరీక్షలలో పాటించవలసిన మెలకువల గురించి సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు వ్యవసాయం మరియు కూలి పనులు చేసుకుంటూ మీ మీద ఎంతో నమ్మకముతో మా పిల్లలు బాగా చదువుకొని వృద్ధిలోకి వస్తారని ఆశపడతారని వారి ఆశను నమ్మకాన్ని వమ్ము చేయకుండా శ్రద్ధగా చదువుకొని మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులతో పాటు మీ విద్యాభ్యాసాన్ని పై చదువులు చదవడానికి వెసులుబాటు కల్పించుకోవాలని, పదవ తరగతి తర్వాత ఇంటర్మీడియట్ మార్కులు నీట్, ఎంసెట్ లో వచ్చిన ర్యాంకుల ఆధారంగా మీరు అనుకున్నది చదవడానికి పదవ తరగతి మార్కులు తప్పనిసరిగా అవసరం పడతాయని, అందుకు క్రమశిక్షణతో చదువుకొని 10/10 ర్యాంకు వచ్చేలా కంకణం కట్టుకోవాలని అన్నారు. అనంతరం కిన్నెరసాని లోని ఆశ్రమ పాఠశాలలో వేదిక్ మాథ్స్ తరగతిని ఉపాధ్యాయురాలు విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించి పిల్లల చేత బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేసిన అనంతరం ఆయన పిల్లలకు సూచనలు ఇస్తూ గణితం సబ్జెక్టు పై భయాన్ని పోగొట్టడానికి వేదిక్ మ్యాథ్స్ ప్రవేశపెట్టడం జరిగిందని, పిల్లలు తప్పనిసరిగా లెక్కలు ఎలా చేస్తున్నది సంబంధిత టీచర్ గమనిస్తూ ఉండాలని, పిల్లల క్లాసులో నేర్చుకున్నదే గాక ఇంటికి పోయి ప్రాక్టికల్ గా చేయాలని అన్నారు. ఉదయం సాయంత్రం సూపర్వైజర్ స్టడీ అవర్స్ లో వేద గణితం సంబంధించిన ప్రాక్టీస్ పిల్లల చేత సంబంధిత హెచ్ఎంలు చేయించాలని అన్నారు. అలాగే ఉలవనూరు మరియు కిన్నెరసాని లో సైన్స్ ల్యాబ్ పరిశీలించి ఎక్స్పైరీ డేట్ అయిపోయిన రసాయనాలు ఏమైనా ఉంటే తీసివేయాలని, సైన్స్ ల్యాబ్ కు సంబంధించిన మెటీరియల్ కావాలంటే తన దృష్టికి తీసుకొని రావాలని పిల్లలకు మాత్రం తప్పనిసరిగా ప్రాక్టికల్ చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, ఉలవనూరు హెచ్ఎం విజయలక్ష్మి, కిన్నెరసాని హెచ్ఎం రామారావు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
మహా శివరాత్రి పండుగ పర్వ దినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తులు శివరాత్రి పండుగను అంగరంగ వైభవంగా ఘనంగా జరుపుకోవాలని, తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా ఆశీర్వదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు. శివ జాగరణలో పరమ శివుడిని భక్తి శ్రద్ధలతో కొలిచి, కోర్కెలు నెరవేర్చుకోవాలన్నారు. శివుని కృపతో రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆయురారోగ్యాన్ని, అష్టయిశ్వర్యాలను, సుఖశాంతులను అందించాలని, ఆ భోళాశంకరుని ఆశీర్వాదాం అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలోని అన్ని శైవ క్షేత్రాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీరు, తదితర సదుపాయాలను కల్పించాలని, ఎక్కడా ఎటువంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, భక్తులకు ఇబ్బంది కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను కోరారు. తెల్లవారు జాము నుంచే ఆలయాలకు భక్తులు పెద్ద ఎత్తున బారులు తీరుతారు కనుక అధికారులు అప్రమత్తంగా ఉంటూ భక్తులుకు ఏ ఇబ్బందీ కలగకుండా స్వామి వారిని దర్శించుకునేలా చూడాలని నామ సూచించారు.

## మార్చి 8 నుంచి పండితాపురంలో శ్రీరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ జాతర



**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
మార్చి నెల ఎనిమిదో తారీకు నుంచి 11 వ తారీకు వరకు కొమ్మి నేపల్లి- పండితాపురం గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం మహోత్సవం సందర్భంగా ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత తొమ్మిదవ రోజున ఆనవాయితీ ప్రకారం జాతర కార్యక్రమం ప్రారంభమగునని, మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం శివాలయం ప్రాంగణంలో జాతరకు సంబంధించి కరపత్రాలు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ పురాతన కాలం నుండి వందల సంవత్సరాల క్రితం నుండి కొమ్మినేపల్లి- పండితాపురం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి ఏడాది పాల్గొనమాసం శుద్ధ ఏకాదశి నాడు అర్ధరాత్రి 12 గంటలకు జరుగుతుందని, ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి కూడ దాదాపు 50 వేల మందికి పైగా ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్లు సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. గతంలో ఇక్కడ ఎడ్ల పందాలు, కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని, మా చిన్నతనంలో దూర ప్రాంతాల నుండి ఎడ్ల బండ్లు కట్టుకొని వచ్చేవారని గుర్తు చేశారు. మార్చి 8 వ తారీకు స్వామివారి గుడికి తోరణాలంకరణ, 9వ తారీకు కళ్యాణం, పదవ తారీకు ఊరేగింపు కార్యక్రమం, 11వ తారీకు పూర్ణాహుతి కార్యక్రమం సందర్భా నుసారంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మల్లి బాబు యాదవ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్ మేకల మల్లికార్జున రావు, పూజారి రామలింగేశ్వర శర్మ, మేకపోతుల మహేష్, భూక్యా నాగేంద్రబాబు పాడిబండ్ల ప్రసాదు జలగం శ్రీను శీలం పుల్లయ్య బండి లక్ష్మీ నర్సు,బండి ఉపేందర్,గుగులోత్ రవి, బొమ్మగాని పిచ్చయ్య, తురక బిక్షం బండి ఎల్లయ్య, దేరంగుల తిరపయ్య, చల్ల మల్లయ్య శివరాత్రి చిన్నబాబు, దొడ్డ వెంకన్న, దరావత్ నాగరాజు, దాసరి గురేష్ అనంతల శ్రీను, చల్ల గోపి చిర్రా అచ్చయ్య కుంచపు కృష్ణ, బొమ్మ గాని శ్రీను చల్ల వీరన్న సూతగాని వీరన్న, వేముల వీరబాబు బత్తుల వీరబాబు బుర్ర రాజాలు, సురభి మంగయ్య, బోనెపల్లి బాబు, తొండల ముత్తయ్య, పల్లె ఉపేందర్ ఉన్నాం ప్రభాకర్ పాల్గొన్నారు

# బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాలు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు :**
బేటి బచావో బేటి పడావో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల వరకు మహిళా పోలీస్ సిబ్బంది తో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. మంగళవారం బేటి బచావో బేటి పడావో వారోత్సవాల్లో భాగంగా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా పోలీస్ సిబ్బంది నిర్వహించిన బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 2015 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం, వారి చదువుల కోసం ఆడపిల్లలని రక్షించండి, ఆడపిల్లలకు చదువు చెప్పండి అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. స్త్రీ, పురుష లింగ సమానత్వం, మహిళా సాధికారితను సాధించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. మహిళలందరూ సమాజానికి దిశా నిర్దేశం చేసే స్థాయికి ఎదగాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన మహిళా సంక్షేమ కార్యక్రమాలను అందరికీ అందుబాటులో అందే విధంగా కృషి చేయాలని కోరారు. అందరం కలిసి బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది, పోలీస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**మంథని, తెలంగాణ ముచ్చట్లు :**

విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాల సాధనకు మార్గం ఏర్పాటు చేసుకోవాలని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. మంథని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన వార్షికోత్సవ వేడుక, సీనియర్స్ వీడ్కోలు పార్టీలో ఏసీపీ మడత రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఏసీపీ మాట్లాడుతూ తల్లి తండ్రులు ఎంతో కష్ట నష్టాలకు ఓర్చి పిల్లలను ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరికను నిజం చేయాల్సిన బాధ్యత పిల్లలపై ఉందన్నారు. నేటి కాలంలో సెల్ ఫోన్లు మంచికి బదులు చేడుకే ఎక్కువ ఉపయోగిస్తున్నారాన్నారు. తప్పుఒప్పులు తెలుసుకొని మంచి వ్యక్తులుగా సమాజం గర్వించే విధంగా ఎదగలన్నారు. కళాశాలలో అధ్యాపకులు చెప్పిన ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. తప్పులు చేస్తేనే తమ దగ్గరకు వస్తారని, ఎలాంటి తప్పులు చేయకుండా ఉంటేనే పోలీస్ స్టేషన్ గడప తొక్కే అవసరం ఉండదన్నారు. నేటి విద్యార్థి దశలో చేసే కొన్ని అనవసర పనులు తాత్కాలికంగా ఆనందం ఇచ్చినా భవిష్యత్తును నాశనం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, మాజీ ప్రిన్సిపాల్ అంబరీష్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించాలి

**చొప్పదండి, ఫిబ్రవరి 25, (న్యూస్ 10) :**

పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులు సూచించిన ఒక ప్రణాళికతో చదివితే,ఒత్తిడిని అధిగమించి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని సురభి కాన్వెంట్ హై స్కూల్ కరస్పాండెంట్ చిప్ప వీరేశం అన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధుర నగర్ చౌరస్తాలోని సురభి కాన్వెంట్ హై స్కూల్ లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ చిప్ప వీరేశం మాట్లాడుతూ బంగారు భవితకు పదో తరగతి అని, తదుపరి మీరు ఎంచుకునే విద్య కీలక మలుపునిస్తుందని అన్నారు.విద్యార్థులకు పలు విషయాలు చెప్పి విద్యార్థులలో చైతన్యం నింపారు. విద్యార్థులు పరీక్షలంటే ఒత్తిడికి లోను కాకుండా ఉపాధ్యాయులు చెప్పే ప్రణాళితో అన్ని సబ్జెక్టులపై కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి ఉత్తమ ఫలితాలను సాధిస్తే పాఠశాలకు, మీయొక్క తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు వస్తుందని అలాగే మీ యొక్క బంధుమిత్రుల కుటుంబంలో మంచి గౌరవం లభిస్తుందని అన్నారు. మీరు చదివే ప్రతి అంశము పైతరవుతులకు ఉపయోగపడుతుందని గ్రహించి ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని శ్రద్ధతో విని ఏకాగ్రతతో చదివితే ఉత్తమ ఫలితాలను సాధించగలుగుతారని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలను చూపరులను ఆకట్టుకొని ఆనందం పజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చిప్ప వీర నర్సయ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ వ్యవహారం..కేసీఆర్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

మేడిగడ్డ అంశంపై కేసీఆర్ వేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ జరిగింది ఈ పిటిషన్‌పై వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం. తీర్పును రిజర్వ్ చేసింది. మేడిగడ్డ కుంగిన వ్యవహారంపై భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కేసీఆర్, హరీష్ రావులు హైకోర్టులో సవాల్ చేశారు. లోయర్ కోర్టులో పిటిషన్ వేసిన రాజలింగమూర్తి చనిపోయాడని కోర్టుకు తెలిపారు కేసీఆర్ తరపు అడ్వకేట్. అయితే కేసు వేసిన పిటిషనర్ చనిపోయినా, పిటిషన్ మెయిన్‌టేనబుల్ అని పీపీ వాదించారు. పిటిషనర్ చనిపోయినా లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేసి మళ్లీ లోయర్ కోర్టుకు రిఫర్ చేయాలని ధర్మాసనాన్ని కోరారు పీపీ. అయితే, పీపీ వాదనలను వ్యతిరేకించారు కేసీఆర్ తరఫున లాయర్. లీగల్ హైర్‌ను ఇంప్లీడ్ చేయడం అనేది సమన్స్ కేసుకకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇది క్రిమినల్ పిటిషన్ కాబట్టి లీగల్ హైర్‌కు ఆస్కారం లేదన్నారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

**అసలేం జరిగింది:**

మేడిగడ్డ బ్యారేజీ కుంగిన వ్యవహారంలో కేసీఆర్, హరీష్ రావులను బాధ్యులను చేస్తూ రాజలింగమూర్తి అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన కోర్టు కేసీఆర్, హరీష్ రావుకు నోటీసులు జారీ చేసింది. అయితే, జిల్లా కోర్టు తన పరిధికి మించి ఉత్తర్వులు జారీ చేసిందంటూ కేసీఆర్, హరీష్ రావు ఇద్దరూ హైకోర్టు ఆశ్రయించారు. భూపాలపల్లి కోర్టు ఉత్తర్వులను కొట్టివేయాలని కోరారు. దీనిపై హకోర్టులో విచారణ జరుగుతుండగానే, ఫిర్యాదుదారుడైన రాజలింగమూర్తి హత్యకు గురయ్యాడు. దీంతో పిటిషనరే చనిపోయాక పిటిషన్‌కు విచారణార్హత ఎలా ఉంటుందని హైకోర్టు ధర్మాసనం ప్రశ్నించింది. ఈ క్రమంలో ఇటు పబ్లిక్ ప్రాసిక్యూటర్, అటు కేసీఆర్, హరీష్ రావు తరఫు న్యాయవాదులు తమ తమ వాదనలు వినిపించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. మరి హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందా అని బీఆర్ఎస్ శ్రేణులతో పాటు సామాన్యుల్లోనూ ఉత్కంఠ నెలకొంది.

## హుస్నాబాద్ లో కలెక్టర్ మను చౌదరి పర్యటన

**హుస్నాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**

జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి హుస్నాబాద్ పట్టణంలో పర్యటించారు. హుస్నాబాద్ పట్టణ ఎంట్రన్స్ లో హుస్నాబాద్ పట్టణం మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను పరిశీలించారు. రహదారి ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న నిర్మాణాల ప్రగతిని వివరించారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను పది రోజులుగా పూర్తి చేయాలని, జిల్లాలో అక్కడక్కడ పెండింగ్లో ఉన్న మెదక్-ఎల్కతుర్తి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను మరియు నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు. తరువాత ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు మరియు మహిళా శక్తి భవనం నిర్మాణానికి లెంకలగడ్డ మరియు ఉమ్మాపూర్ లలో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, మరియు తాసిల్దార్ రవీందర్ రెడ్డి, ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి విస్తీర్ణం తదితర వివరాలను అందించారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యలక్ష్యం

**- రామకృష్ణ రెడ్డి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వనపర్తి**

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేపడుతున్న రైతు సంక్షేమ పథకాలపై, అదేవిధంగా ఇతర సంక్షేమ పథకాలపై, సీఎం రేవంత్ రెడ్డి పై బురద జల్లె మాటలు కేటీఆర్ మాట్లాడటం సిగ్గుచేటు అని వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో, రైతులకు ఏమాత్రం సాయం చేశారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గత హాయంలో మోసపూరిత హామీల తో ప్రజలను నమ్మించి 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఏనాడు ప్రజలను కలవడానికి ఇష్టపడని మీరు ఇప్పుడు అధికారం పోగానే ప్రజలు గుర్తుకొస్తున్నారా అని అన్నారు. రైతుల పేర్లు చెప్పుకొని దీక్ష చేసినటువంటి, రైతు దీక్ష- దొంగ దీక్ష అని, రైతుల సంక్షేమ పథకాల గురించి కేటీఆర్ మాట్లాడే మాటలను, ప్రజలు చీకొడుతున్నారని పదేళ్లు చేసిన పనులను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మీ ప్రభుత్వ హాయంలో రైతులందరూ మీరు మాట్లాడుతున్నట్లు రాజులు కాదు కదా కనీసం కూలీలు వారిని కూడా చూడకుండా అన్యాయం చేశారని, కానీ ఈ రోజు రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. రైతుల రుణమాఫీ అని మోసపూరిత హామీ తో రెండుసార్లు గద్దెనెక్కి, కనీసం ఒక్కసారైనా లక్ష రూపాయల రుణమాఫీ కూడా చేయని ప్రభుత్వం మీ గత ప్రభుత్వమని అన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్లు అప్పుల రాష్ట్రంగా మార్చారని, ఈ యొక్క అప్పుకు దాదాపు ఆరు వేల కోట్లకు పైగా మిత్తి కడుతున్నామని, అయినా సరే మా యొక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే రైతులందరికీ భారతదేశ చరిత్రలోనే, ఏకకాలంలోనే రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానిది అని అన్నారు. అదేవిధంగా రైతులందరికీ రైతు భరోసా కింద సంవత్సరానికి ఎకరానికి12000 రూ, ఇస్తున్నామని అన్నారు. ఇదివరకే చాలా మంది రైతులకు 6000 రూ, తమ ఖాతాలో పడ్డాయని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోఏ ఒక్క కౌలు రైతును పట్టించుకోకపోగా, ఈ రోజు మా కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ఆత్మీయ భరోసా కింద సం,12000 వేస్తున్నామని అన్నారు. అదే విదంగా వరి సాగు చేసే రైతలందరికి రూ,500 బోనస్ కూడా ఇస్తున్నామని తెలిపారు. కానీ మీరు



రైతుబంద్ పేరు చెప్పి అసలైన రైతులకు ఇవ్వకుండా గుట్టలకు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు, రోడ్లకు మరియు, వంద ఎకరాలు ఉన్నా బుస్వాములకు వృధా నిధులను సమాకూర్చారని విమర్చించారు. ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, రుణమాఫీ చేయ్యాలేదని, ఉద్యోగాలు కల్పించలేదని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని, పైగా ఇందిరమ్మ ఇల్లు ఏవి అని అడగడానికి కూడా సిగ్గుండాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కేటీఆర్ కు బిఆర్ఎస్ పార్టీకి తప్పకుండా తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారని వనపర్తి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కొత్త కాపు రామకృష్ణారెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు.

# సీతారామ ప్రాజెక్ట్ పనులపై మంత్రి తుమ్మల ప్రత్యేక దృష్టి

- **సత్తుపల్లి ట్రంకు భూసేకరణకు నిధులు ఇవ్వాలని సీఎంను కోరిన మంత్రి**
- **తక్షణమే స్పందించి రూ.50 కోట్లు విడుదలకు సీఎం రేవంత్ ఆదేశం**
- **నిధులు విడుదల చేస్తూ ఆర్థిక శాఖ ఉత్తర్వులు**
- **ఏన్కూరు పూసగూడెం పనులు పరిశీలించిన మంత్రి తుమ్మల**
- **పనులు వేగవంతం చేయాలని అధికారులకు తుమ్మల ఆదేశం**
- **సత్తుపల్లికి ఈ ఏడాది నీరు అందిస్తాం మంత్రి తుమ్మల వెల్లడి**



**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

ఉమ్మడి ఖమ్మం జిల్లా వరప్రదాయని సీతారామ ప్రాజెక్టుపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక దృష్టించారు. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టును యుద్ధ ప్రతిదిన పూర్తిచేసేలా అనుక్షణం అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేస్తున్నారు. ప్రాజెక్టు పనుల్లో ఎక్కడా కూడా నిర్లక్ష్యం లేకుండా, ఎక్కడ ఎలాంటి సమస్యలు రాకుండా మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ చూపుతున్నారు. సత్తుపల్లి ట్రంక్ (యాతాలకుంట టన్నెల్ ) భూసేకరణ కు సంబంధించి రూపాయల 80 కోట్లు పెండింగ్ లో ఉండడంతో ఈ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్వయంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. మొదటి విడతగా రూ. 50 కోట్లు నిధులు మంజూరు చేస్తే పనులు ప్రారంభమవుతాయని ప్రాజెక్టు కల సాకారం అవుతుందని సీఎంకు విన్నవించారు. దీనికి స్పందించిన ముఖ్యమంత్రి నిధులు విడుదల చేసేలా ఆర్థికశాఖకు ఆదేశాలు జారీ చేశారు.

**రూ.50 కోట్లు విడుదల...**

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభ్యర్థనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తక్షణమే సత్తుపల్లి ట్రంకు భూనిర్వాసితులకు రూ. 50 కోట్లు చెల్లించేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆర్థిక శాఖ 50 కోట్ల రూపాయలను భూసేకరణకు విడుదల చేసింది.

**సత్తుపల్లి గోదావరి జలాలు...**

సీతారామ ప్రాజెక్ట్ పూర్తిచేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను తీసుకురావడమే తన రాజకీయ లక్ష్యమని మంత్రి తుమ్మల పలుమార్లు ప్రకటించారు. ఆయన లక్ష్యం దిశగా పనుల్లో రాజి లేకుండా నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నారు. సీఎం రేవంత్ సత్తుపల్లి ట్రంకు భూసేకరణకు నిధులు మంజూరు చేయడంతో ఈ ఏడాది సత్తుపల్లి కి గోదావరి జలాలు అందిస్తానని మంత్రి తుమ్మల సీఎంకు హామీ ఇచ్చారు. సీతారామ ప్రాజెక్టు సత్తుపల్లి ట్రంకు కెనాల్ పూర్తయితే సత్తుపల్లిలో రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. ఈ నేపథ్యంలో మంత్రి తుమ్మల సీతారామ ప్రాజెక్ట పనులను వేగవంతం చేసేలా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇప్పటికే ఏన్కూరు, పూసగూడెం పనులను పరిశీలించారు పనులు నత్తనడకన సాగడంతో అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.

## కేసీఆర్ వ్యాఖ్యాలు వెనక్కి తీసుకోవాలి

**మేడ్చల్,తెలంగాణ ముచ్చట్లు :**

మాజీ సీఎం కేసీఆర్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జి కంది కంటి అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం ఉప్పల్ లోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కూటమి జతకట్టి తెలంగాణ కు వస్తాడు అని అంటూ తెలంగాణ ప్రజలను మరోసారి కేసీఆర్ మోసం చేసే ప్రయత్నం చేసి తెలంగాణలో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ రగల్చాలని చూస్తున్నాడు. దీన్ని తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు.తెలంగాణ సెంటిమెంట్ ను ఉపయోగించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసిన ఘనత కేసీఆర్ ది అని ఎద్దేవా చేశారు.కుటుంబ పాలనతో వారి కుటుంబ సభ్యులు తెలంగాణ కు 7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారని అన్నారు.కేసీఆర్ ఎన్ని మాయ మాటలు చెప్పిన ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరు. కచ్చితంగా వచ్చే మున్సిపల్ ఎన్నికల లో, స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రతి డివిజన్ నుండి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పోటీలో ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకువచ్చే విధంగా ప్రతి నాయకుడు కృషి చేస్తాడని అన్నారు.

## మిషన్ భగీరథ పైపు లీకేజీ

**జోగులాంబ, తెంగాణమచ్చట్లు :**

మిషన్ భగీరథ పైప్ వాల్ లీకేజీ తో డ్రైనేజీ గుంటగా మారింది. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణం రైచూర్ రోడ్ రైల్వే బ్రిడ్జి ప్రక్కన మిషన్ భగీరథ పైపు వాల్ లీకేజై నీరు చేరి డ్రైనేజీ గుంట గా మారింది. అందులో పందులు, కుక్కలు పొర్లాడి డ్రైనేజీ గుంతగా మారిపో యింది. ఆ నీరు మిషన్ భగీరథ పైపులకు చేరి మంచినీరు కలుషితమై ప్రజలకు హాని కలిగించే ప్రమాదం ఉంది. వెంటనే మిషన్ భగీరథ జిల్లా అధికారులు , మున్సిపల్ కమిషనర్ స్పందించి చర్యలు చేపట్టగలరని ప్రజలు కోరుతున్నారు.

# మద్యం సిండికేట్ చీకటి వ్యాపారంపై ధ్వజం

**భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణముచ్చట్లు**

భద్రాచలం కారు చీకట్లు కమ్ముకున్న మద్యం చీకటి వ్యాపారంపై మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సిండికేట్ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకీ పెరి గిపోతున్నాయని ఆమె మండిపడ్డారు. ఏజెన్సీలో మద్యం సిండికేట్ చీకటి వ్యాపారం చట్ట విరుద్ధమని తక్షణమే విరమించుకోవాలని ఆమె మద్యం సిండికేట్ మాఫియాను హెచ్చరిం చారు. మద్యం టెండర్లు తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం మద్యం టెండర్లు లైసె న్సును పొందిన ఆదివాసి వ్యాపారులు మద్యం నిర్వహించట్లేదని గిరిజనేతర అగ్రవర్ణ ఆధిపత్య కులాలు చట్టాన్ని ఉల్లంఘించి మద్యం వ్యాపారం నిర్వహి స్తున్నదనీ ఇది సరైన విధానం కాదని ఆమె హితవు పలికారు. చట్ట ఉల్లం ఘన వలన బడుగు బలహీన వర్గాల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆమె ఉద్ఘాటించారు. పెస చట్టం ప్రకారం మద్యం వ్యాపారం గిరిజనులే చేయాల ని గ్రామ సభ ఆమోదంతో మద్యం వ్యాపారం కొనసాగాలని అలా జరగకు ండా ఆదివాసుల రక్షణ కవచం అయి నా పీసా చట్టాన్ని తుంగలో తొక్కి తూ ట్లు పొడుస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సిండికేట్ దందా వలన చిన్నాచితక కుటుంబాలు వీధిన పడుతున్నాయని యువకులు తాగి బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని దానికి కారణం మద్యం సిండికేట్ వ్యాపారమేనని ఆమె తెలిపారు. విచ్చలవిడిగా మద్యాన్ని బెల్ట్ షాపులుగా చేసి ప్రభుత్వ పాలసీకి విరుద్ధంగా వ్యవహరించడం

దారుణమని ఆమె అన్నారు. మద్యం మాఫియాను అరికట్టాలని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని ఉద్యమకారులను డబ్బులు ఇచ్చి లొంగదీసుకుంటున్నారని ఆమె అన్నారు. అధికారుల అండదండలు రాజకీయ నాయకుల ప్రోత్భలం వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నాయని ఇప్పటికైనా మద్యం బెల్ట్ షాపులను రద్దుచేసి లైసెన్స్ దారులే మద్యం ప్రభుత్వ పాలసీకి అనుకూలంగా విక్రయించాలని బినామీల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

## మాది ఇండియా టీం.. కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

**కరీంనగర్, తెలంగాణ మచ్చట్లు :**

మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతాం” అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు.

తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా?. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు.

మీరు వాళ్లను అరెస్ట్ చేయకుండా పారిపోయేలా చేసిందే కాంగ్రెస్. మీరు విదేశాలకు పంపిస్తే...మేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకియ్యలే?. నన్ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి బీసీలకు అన్యాయం చేశారనడం అబద్ధం. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా ప్రమోషన్ ఇచ్చింది.కాంగ్రెస్ పాలన బాగుందని విర్రవీగుతున్న సీఎంకు సవాల్ చేస్తున్నా...మీ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా అని సవాల్ విసిరారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

# విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలి



**ఐనవోలు, తెలంగాణ ముచ్చట్లు :** విద్యార్థులు తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవడానికి విద్యతోపాటు జీవన నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సి.డబ్ల్యూ.సి. సభ్యులు మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. మంగళవారం ఐనవోలు మండలంలోని పున్నేల్‌లోని ఏకశిల ఈ టెక్నో స్కూల్‌లో విద్యార్థులకు ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరై ప్రసంగించారు.విద్యార్థులు విద్యతోపాటు సహవిద్యకార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని, ప్రపంచ ఆరోగ్య సంస్థ పాఠశాల విద్యార్థులకు సూచించిన స్వీయ అవగాహన,సహానుభూతి, ఇతరులతో మాట్లాడే విధానం, సృజనాత్మకత ఆలోచన,సమయస్ఫూర్తి వంటి జీవన నైపుణ్యాలను అలవరచుకోవాలని అన్నారు. తాము ఎన్నుకున్న లక్ష్యం వైపు చేరుకుంటున్న క్రమంలో ఎదురయ్యే అవరోధాలను అధిగమిస్తూ, వక్రమార్గాల వైపు పోకుండా ఉండాలని సూచించారు.సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ అధ్యక్షులు రిటైర్డ్ డిఎస్పి దామెర నర్సయ్య మాట్లాడుతూ విద్యతోపాటు వినయాన్ని కలిగిఉండాలని,ఇంట్లో ఉన్న వయో వృద్ధులతో ప్రేమగా గౌరవంగా మాట్లాడాలని,వారి అనుభవాల నుండి ఎన్నో విషయాలను నేర్చుకోవాలని సూచించారు. సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగంధర్ మాట్లాడుతూ సమయం విలువైనది దాన్ని సెల్ఫోన్‌లో వృధా చేయకుండా ఇంట్లోని నానమ్మ,తాతయ్యలతో గడపాలని సూచించారు. ఎం.ఈ.ఓ. మాట్లాడుతూ విద్యార్థులు విద్యలో పోటీతత్వాన్నీ అలవరచుకోవాలని అన్నారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులు అసాంఘికమైన అలవాట్లకు మొగ్గు చూపుతున్నారని, అనాలోచితంగా అలాంటివాటి వైపు పోకుండా ఉన్నతమైన ఆలోచనలు చేయాలని అన్నారు. కార్యమానికి ముందుగా విద్యార్థులను ఉత్తేజపరుస్తూ వెంకటేశ్వర్లు పాటలు పాడారు. కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. బాబు అధ్యక్షత వహించగా వైస్ ప్రిండిపిల్ కిరణ్ కుమార్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక సమ్మేళనానికి తరలి రావాలి

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :** ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయ గ్రీవాచారి గ్రౌండ్స్ లో ఫిబ్రవరి 26న నిర్వహించ నున్న మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనాన్ని సభా ప్రాంగణాన్ని ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి జైపాల్ రెడ్డి, ఎలాగందుల రాజు, కార్పొరేటర్ రవి నాయక్ లతో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి కార్యక్రమం విశేషాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. గత వైభవం తెలిసినప్పుడే మన భవిష్యత్ గమ్యాన్ని చేరుకోగలమని, కాబట్టి, ఓరుగల్లు గడ్డ మీద పుట్టిన ప్రతీ పౌరుడు మన ప్రాంత విశిష్ఠత, ఔన్నత్యం తెలుసుకోవాలని అన్నారు. ఆ ఆలోచనలో భాగంగానే ప్రతీ ఏడు మన ఓరుగల్లు వైభవాన్ని, ఆధ్యాత్మిక సాంస్కృతిక కళా వైభవాన్ని చాటుతూ ఎంతో వైభవంగా మహా శివరాత్రి ఉత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ప్రతిభను కనపర్చిన, సేవలందించిన ప్రతిభావంతులకు, మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ ఔన్నత్యాన్ని చాటుతున్న వారికి ప్రతీ ఏడు లాగే ఈ ఏడాది కూడా లికాకతీయ పురస్కారంలి ప్రధానం చేసి, సత్కరించుకోవడం జరుగుతుంది. ఈ సారి వేడుకలకు మాజీ మంత్రి తన్నీరు హరీర్ రావు హాజరవుతానని వెల్లడించారు. ఈ ఏడాది చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్, ఇస్కాన్ స్వామిజీ స్వామి ప్రణవానంద దాస్, జొన్నవి



త్తుల రామలింగేశ్వరరావుచే ప్రవచనాలు, చిందు యక్షగాన కళాకారులు పద్మ శ్రీ గడ్డం సమ్మయ్య, ప్రముఖ గేయ రచయిత, కవి, దేశపతి శ్రీనివాస్, అనంత శ్రీ రాంలచే తెలంగాణ సాంస్కృతిక కళా వైభవం సందేశాలు ఉంటాయన్నారు. అలాగే జాగరణ లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, పేరిణి శివతాండవం, సహస్ర లింగార్చన, సప్త హారతి కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అందరూ కుటుంబ సమేతంగా హాజరై సాంస్కృతిక, కళా వైభవాన్ని తిలకించాలని అన్నారు. ఓరుగల్లు ప్రజల అండతో, ఆధరణతోనే ఈ కార్యక్రమం దిగ్విజయంగా సాగుతుందని, ఇండస్ ఫౌండేషన్ మహా అంటే తమ ఇంట్లో కార్యక్రమం లాగే సాగుతుందని అంచనాతో వస్తారని, అందుకు తగ్గట్టు ఏర్పాట్లు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఓరుగల్లు అణువణువునా శివతత్వం ఉందని, ఎక్కడ తవ్వినా శివ లింగాలు, విగ్రహాలు బయటపడుతాయని అన్నారు. అందుకే ఆ శివుడి అనుగ్రహం తోనే ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాకేష్ రెడ్డి నిర్వహిస్తున్న కార్యక్రమం దిగ్విజయంగా సాగుతుందని కొనియాడారు. ప్రజలంతా ఎప్పుడెప్పుడు శివరాత్రి వేడుకలు జరుగుతాయా అని ఎదురుచూస్తున్నారని, పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఒకవైపు కుంభ మేళాలో అంచనాకు మించి ప్రజలు హాజరై వియవంతం చేశారని అలాగే ఈ సారి మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కూడా దిగ్విజయంగా సాగుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. ఇంతటి బృహత్తర కార్యక్రమం నిర్వహించాలంటే చాలా కష్టం తో కూడుకున్న పని అయినప్పటికి రాకేష్ రెడ్డి సంకల్ప బలం, భగవంతుడి అనుగ్రహంతో ఇది సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఫౌండేషన్ శివరాత్రి కార్యక్రమం ఇస్రో స్పెస్ టూటర్ శశాంక్ భూపతి, కోఆర్డినేటర్ లు అభిషేక్, దీపక్, సుకాంత్, డాక్టర్. కొమురన్న, యాదగిరి, కొడారి రవి, జెట్టి రాజేందర్, ప్రశాంత్, సుమన్ గౌడ్, సతీష్ రెడ్డి, మనోజ్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ నిరంతరం సరఫరా చేయాలి: కలెక్టర్ రాహుల్ శర్మ



**బ్యూరో చీఫ్,తెలంగాణ ముచ్చట్లు :** వేసవిలో అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యుత్ సరఫరా ఇన్ పుట్, ఔట్ పుట్ గురించి, ట్రాన్స్ ఫార్మర్లు, ఫీడర్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్యాలయంలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో విద్యుత్ వినియోగం పెరుగుతుందని, పెరుగుదలకు అనుగుణంగా ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఆదేశించారు. వేసవిలో విద్యుత్ వినియోగం పెరిగే అవకాశము న్నందున, ముందస్తు ప్రణాళికలతో అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, ఇతర సాంకేతిక పరంగా ఎదురయ్యే అంశాలలో. లోపాలు ఉంటే వెంటనే సరిచేయాలని తెలిపారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు సిద్ధంగా ఉంచడం, లోడ్ మేనేజ్‌మెంట్‌కు ప్రత్యేక ప్రణాళిక రూపొందించడం వంటి చర్యలను అమలు చేయాలని పేర్కొన్నారు. ఉప విద్యుత్తు కేంద్రాలు, నూతన పోల్స్ ఏర్పాటుకు అవసరమైన అటవీ భూముల కొరకు 28వ తేదీన విద్యుత్తు, అటవీ అధికారులతో సమావేశం నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాలు 48 ఉన్నాయని, వాటి పరిధిలో ప్రతి రోజు విద్యుత్తు వినియోగం నమోదులు చేయాలని ఆదేశించారు. సిబ్బంది చాలా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా వ్యవసాయ, పారిశ్రామిక, గృహ వినియోగ దారులకు అంతరాయం లేకుండా 24 గంటలు నిరంతరాయ సరఫరా ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, డీఈ పాపిరెడ్డి, టెక్నికల్ డీఈ వెంకటేశం, ఆపరేషన్ ఈడీఈ నాగరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల కొరత లేకుండా చూడాలి

ఎరువుల కొరత రాకుండా సకాలంలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వ్యవసాయ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని రాం సాయి ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్, జంగేడులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు పరిశీలించిన ఆయన, రైతుల అవసరాలకు తగినంత నిల్వలు అందుబాటులో ఉంచాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 1950 టన్నుల యూరియా డీలర్లు దగ్గర, 650 టన్నులు మార్కెఫెడ్ వద్ద అందుబాటులో ఉందని తెలిపారు. రానున్న వారం రోజుల్లో అదనంగా 2 వేల టన్నులు జిల్లాకు రానున్నట్లు తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో 315 ప్రైవేట్ ఎరువుల దుకాణాలు, 57 ప్రభుత్వ దుకాణాల ద్వారా ఎరువుల విక్రయం జరుగుతోందని వివరించారు. ఎరువుల సరఫరా ఆధార్ నమోదు ప్రకారం మాత్రమే జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు.రోజువారీ విక్రయాలను సమీక్షించి, అవసరాన్ని బట్టి ఎరువుల కేటాయింపులు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, టాస్క్ ఫోర్స్ టీములు ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, భూపాలపల్లి మండల వ్యవసాయాధికారి సతీష్ పాల్గొన్నారు.

# శివరాత్రి వేళ... ట్రైసిటీ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు

**హన్మకొండ, తెలంగాణ ముచ్చట్లు :**



హన్మకొండ,వరంగల్, కాజీపేట ఏరియా ప్రజలకి ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ పలు సూచనలు చేశారు. తేదీ 26-2-2025 రోజున మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పూజల నిమిత్తం భక్తులు తమ వాహనాల్లో వేయిస్తంభాల గుడికి వేలాదిగా తరలివస్తారు. కానీ ఆలయం దగ్గర పరిసరాలలో ఎలాంటి పార్కింగ్ స్థలాలు లేవు. కావునా భక్తులు సాధ్యమైనంత త్వరగా ఆలయానికి చేరుకుని దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యం తో ట్రాఫిక్ రాకపోకలను క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందన్నారు. ములుగు ఎక్స్ రోడ్ నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే భక్తుల వాహనాలను అలంకార్ జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. హన్మకొండ చౌరస్తా నుంచి వచ్చే భక్తుల వాహనాలను అమృత జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తామని భక్తులు ఇది గమనించి తమ ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. అలాగే ములుగు రోడ్డు నుండి వేయిస్తంభాల గుడి వైపు వచ్చే సాధారణ వాహనాలు టూవీలర్స్, ఆటోలు, కార్లు మొదలగు వాహనాలు అలంకార్ సెంటర్, కాపువాడ, బాలంజినేయ స్వామి దేవాలయం మీదుగా వెళ్లాలన్నారు. అలంకార్ సెంటర్ నుండి బాలాంజినేయస్వామి దేవాలయం వరకు ( కాపువాడ వైపు)రోడ్ కి రెండు వైపులా ఎటువంటి వాహనాలు పార్కింగ్ చేయరాదన్నారు.

# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం



**హన్మకొండ,తెలంగాణ ముచ్చట్లు :**

యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా చెందిన జొన్నల వనిత - రాజేష్ పెళ్లిరోజు సందర్భంగా జొన్నల వనిత - రాజేష్ దంపతుల సహకారంతో లూయిస్ ఆందుల ఆదర్శ పాఠశాల ఆటోనగర్, వరంగల్ లో ఉన్న చిన్నారులకు 384వ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జొన్నల వనిత - రాజేష్, డబ్బేట జితేందర్, కార్తీక్, వంశీ కృష్ణ, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వి, ఉప్పరపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సుధాకర్ గౌడ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలి

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని గౌడ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఐనవోలు మండలంలోని పంతిని గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్‌కు అవకాశం కల్పించాలని కోరుతూ కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా ఐనవోలు





**కంఠమహేశ్వర స్వామి, రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అభిమానులు**

మండలం పంతిని గ్రామంలో జన్మించిన బండి సుధాకర్ గౌడ్ సముద్రం లాంటి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని నేడు టీపీసీసీ అధికార ప్రతినిధి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు.పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కన్న తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ మాజీ ముఖ్య మంత్రి దివంగత నేత వై.ఎస్. రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా పేరొందిన నేతగా రాష్ట్ర అధినాయకత్వానికి నమ్మినబంటుగా ఉన్న సుధాకర్ గౌడ్ సేవలను ఢిల్లీ పెద్దలు గుర్తించి ఆయనకు రాబోయే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో తప్పకుండా అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మదూరి మల్లేశం సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, బండి మహేందర్,చిర్ర శ్రీధర్,బండి రమేష్,మదూరి రాజు(చిన్న), బరిగెల స్వామి,బండి శ్రీనివాస్,మదూరి రాజు,సమ్మెట రాజు,దంసాని ఎల్లకుమార్,కల్లెపు రాములు, సమ్మెట శ్రీను,బండి రమేష్,మేకల సుధాకర్,గుర్రపు రాము,దంసాని రాము,దంసాని బాలు,దాసరి రాజు, తుమ్మల మహేందర్,సట్ల రాజు,తదితరులు పాల్గొన్నారు.

# బీసీ అభ్యర్థులను ఎమ్మెల్సీలుగా గెలిపించాలి

**కమలాపూర్ తెలంగాణ ముచ్చట్లు :**

కమలాపూర్ మండలంలోని శ్రీరాములపల్లి అంబాల మదన్నపేట శనిగరం ఉప్పల్ గూడూరు గ్రామాల్లో సబ్బండ వర్గాలు బలపరిచిన అభ్యర్థులు వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ మరియు కరీంనగర్ పట్ట భద్రుల అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకి మొదటి ప్రాథణ్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. బీసీ అభ్యర్థులైన వీరికి అమూల్యమైన ఓటు మొదటి ప్రాధాన్యతగా వేసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సుందర్ రాజ్ సతీమణి మరియు బీసీ సంఘాల జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్. మండల అధ్యక్షులు కత్తి రమేష్. పోరండ్ల తిరుపతి. మార్క అరవింద్.తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్‌ను కలిసిన విద్యార్థులు

మొదటిపేజీ తరువాయి

విధానం గురించి గవర్నర్ తెలుసుకు న్నారు. పాఠశాలలో పండించే కూరగా యలతో మధ్యాహ్న భోజనం అందించ డాన్ని గవర్నర్ అభినందించారు. మల్లెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజభవన్ పర్యట నకు గాను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ఏర్పాట్లను చేశారు. విద్యార్థులు గవర్నర్‌కు మహా శివరాత్రి శు భాకాంక్షలు తెలియజేసి విద్యార్థులు గీసిన గవర్నర్ చిత్రపటాన్ని బహుమ తిగా అందజేశారు. రాజ్ భవన్‌ను విద్యార్థులకు పూర్తి స్థాయిలో చూపిం చేలా గవర్నర్ అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. గవర్నర్ ఆదేశాల మేరకు పిల్లలకు అధికారులు రాజ్ భవన్‌ను పూర్తిగా చూపించారు. గవర్నర్‌ను కలిసి న విద్యార్థులు రాజ్ భవన్‌లో చాలా సంతోషంగా గడిపారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ ను విద్యార్థిని విద్యార్థు లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, జిల్లా యం త్రాంగం ఘనంగా సత్కరించింది. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అకాడమిక్ అధికారి రామకృష్ణ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యా యులు కృష్ణ వేణి, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాశివరాత్రి జాతరకు ముస్తాబవుతున్న మోతెగడ్డ వీరభద్రిని ఆలయం..

- 800 ఏండ్లు క్రితం కాకతీయుల కాలంలో రాజు కి ఆలయం కట్టిన గిరిజనులు.....
- చుట్టూ గోదావరి ...మధ్యలో.. గుట్టపై వేంచేసియున్న భద్రకాళి సమేత వీరభద్ర స్వామీఆలయం..
- సంతానం కోసం పాన సార వ్రతం చేయటం ఆనవాయితీ...
- పచ్చని బైళ్ళు ...ఆహ్లాదకరమైన వాతావరణం ఈ ఆలయానికి పుట్టినిల్లు...
- అర్ధరాత్రి 12 గంటలకు స్వామి వార్ల కళ్యాణ వేడుక కనువిందుగా....
- మోతే గడ్డ జాతరకు భద్రాచలం సారపాక నుండి ఇరువైపులా దారులు
- ఎండోమెంట్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి బందోబస్తుతో జాతర ఏర్పాట్లు....
- ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ' ఒరిస్సా, ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుండి జాతరకు రానున్న భక్తులు...









**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
కాకతీయుల రాజు గత ఎనిమిది వందల సంవత్సరాల క్రితం అటవీ ప్రాంతమైన భద్రాచలం సమీపంలో ఉన్నతి మోతి గడ్డ వైపు కాకతీయ రాజు వీరభద్రుడు వేట కోసం రావడం ఈ ప్రాంతంలో ఉన్నటువంటి భద్రకాళి అనే గిరిజన మహిళ ను కళ్యాణం చేసుకోవడం ఈ ప్రాంత వాసులను నాటినుండి అన్ని రకాలుగా కాపాడుతూ రావడం కాలక్రమమైన వారికి ఆలయం గుట్టపై నిర్మాణం చేయడం ప్రతి మహాశివరాత్రి పర్వదినాన ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తూ ఉంది. వీరభద్ర స్వామి వారి కళ్యాణ వేడుక అంగరంగ వైభవంగా కన్నుల పండుగ ప్రతి సంవత్సరం మహాశివరాత్రి పర్వదినాన అర్ధరాత్రి కళ్యాణ వేడుక జరుగుతుంది ఈ వేడుకకు ఒరిస్సా ఛత్తీస్గడ్ ఆంధ్ర తెలంగాణ ప్రాంతాల నుండి హాజరై స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటూ ఉండటం ఇక్కడ ఆనవాయితీగా వస్తుంది ఇక్కడ జరిగే కళ్యాణానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో అన్ని రకాల ఏర్పాట్లు చేస్తూ ఉంటారు.

**పడవలపై ప్రయాణం.. స్వామివారి దర్శనం...**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే గ్రామం గోదావరి నది మధ్యలో గుట్టపై స్వామివారిలు ఆలయం ఉంటుంది ఈ యొక్క ఆలయానికి భద్రాచలం నుండి మోతే గ్రామం నుండి ఇరువైపులా నుండి స్వామివారి ఆలయానికి భక్తులు చేరుకుంటూ ఉంటారు భద్రాచలం చెన్నంపేట ప్రాంతంలో పార్కింగ్ ఏర్పాటు చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు దేవాలయ శాఖ వారు గుడి కమిటీ వారు చేస్తూ ఉంటారు..అలాగే మోతే గ్రామం నుంచి వచ్చేటివారు గోదావరి నదిపై పడవలో మీద ప్రయాణం చేసి స్వామి వారి కొట్టకు చేరుకొని స్వామివారిని దర్శించేసుకుని మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితీగా ప్రతి సంవత్సరం వస్తూ ఉంటుంది ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా అవాంతరాలు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు అధికారులు చేస్తూ ఉంటారు.

**ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆలయం...**
అలనాటి తీపి గుర్తులుగా ఉన్నటువంటి పురాతన ఆలయాలలో శ్రీ శ్రీ వీరభద్ర స్వామి వారి యొక్క ఆలయం కూడా ఒకటిఅని చెప్పవచ్చు. ఈ ఆలయానికి సంవత్సరం మొత్తంలో నాలుగు నెలలు వర్షాకాలం తప్ప మిగతా సమయాలలో పూజలు జరుగుతూ ఉంటాయి కానీ మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ ప్రత్యేకమైనటువంటి కళ్యాణ వేడుక అర్ధరాత్రి జరుగుతోంది ఈ యొక్క కళ్యాణ వేడుకకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తూ ఉండటం భక్తులు హాజరవటం జరుగుతుంది. కాకతీయుల నాటి ఆలయం ఇప్పటికీ కూడా అత్యంత పటిష్టంగా చెక్కుచెదరని పరిస్థితిలో ఉండటం ఆనాటి శిల్పులు వారి కళకు అద్దం పడుతూ ఉంటుంది.అయితే ఈ ఆలయానికి వచ్చేటప్పుడు పరిశీలిస్తే పచ్చని బైళ్ళ మధ్య ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో ఇసుకతనులలో నడుచుకుంటూ సరదాగా మాటలు చెప్పుకుంటూ స్వామివారి నామస్మరణ చేస్తూ భక్తులు జాతరకు వస్తూ ఉంటారు గిరిజన సాంప్రదాయాలు గుర్తుపడేలా ఇక్కడ కళ్యాణ వేడుక స్వామి వారి యొక్క పూజలు జరుగుతూ ఉంటాయి. ఉదయాన్నే ప్రత్యేకమైన పూజలు అభిషేకాలు కళ్యాణ వేడుకు సంబంధించిన క్రతువు జరుగుతూ ఉంటుంది.

**సంతానం కోసం మహిళలు ప్రత్యేక పూజలు....**
ఈ ఆలయానికి మహిళలు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు గుడి వెనకాల పానసార వ్రతం నిర్వహిస్తూ ఉంటారు స్వామివారి గుడి వెనక భాగంలో సాష్టాంగ నమస్కారం చేస్తూ కోరికలు కోరుకుంటారు సంతానం కలగాలని ముడుపులు కట్టుకొని మొక్కులు మొక్కుకుంటారు. వారి కోరికలు తీరుస్తూ వారి యొక్క మొక్కులు తీర్చుకోవటం ఈ ఆలయానికి ప్రసిద్ధి. తెల్లవారులు ఆలయంలో జరిగే పూజలు కళ్యాణ వేడుకలు వీక్షిస్తూ జాగారం చేస్తూ పూజలు నిర్వహించటం ఇక్కడ ఆనవాయితీగా ప్రతి సంవత్సరం వస్తూ ఉంటుంది.గిరిజన సాంప్రదాయ ప్రకారం ఈ కళ్యాణ వేడుక ఇక్కడ అర్ధరాత్రి జరుగుతుంది ఎదుర్కోలు ఉత్సవం అందరము వైభవంగా నిర్వహిస్తారు. సంతానం లేనివారు ఇక్కడ ప్రత్యేకమైనటువంటి పూజ నిర్వహించి మొక్కులు మొక్కుకోవడం ఆనవాయితీ..

**చూడముచ్చటగా ఆలయం ప్రదేశాలు....**
మోతిగడ్డ వీరన్న జాతరకు వచ్చే భక్తులు ఎంతో సంతోషంగా సరదాగా గడపటం ఈ యొక్క ప్రాంతాలు ప్రదేశాలు పరిశీలించటం ఆనవాయితీగా వస్తూ ఉంటుంది గుడికి వెళ్ళేటప్పుడు పచ్చని పొలాలు గోదావరి నది లో పడవపై ప్రయాణం పిల్లలు పెద్దలు ఎంతో సంతోషంగా గడుపుతారు ఆస్వాదిస్తారు. భద్రాచలం నుంచి చన్నంపేట మీదగా గోదావరి పరివాహక ప్రాంతంలో నడుచుకుంటూ ఇసుక తినలమచ్చిన ముచ్చట్లు చెప్పుకుంటూ సరదా సరదాగా నడక సాగిస్తూ స్వామివారి యొక్క గుడికి చేరుకుంటూ ఉంటారు ఈ ప్రాంతం అంతా కూడా ఆహ్లాదకరంగా కనిపిస్తూ ఉంటుంది ఒకపక్క ఇసుక జనులు మరొక పక్క గోదావరి గుట్టపైన స్వామివారి ఆలయం గుట్టపై నుంచి నరు దిక్కులు చూసిన ఆహ్లాకరమైనటువంటి వాతావరణం పచ్చటి పొలాలు గోదావరి పరవళ్ళు మరొకక సారపాక నుండి భద్రాచలానికి రెండు బ్రిడ్జిలు వాహనాలు ఎంతో ఆహ్లాదాన్ని కలుగజేస్తాయి ప్రశాంతమైనటువంటి వాతావరణం చల్లటి గాలి చక్కని వాతావ రణం ఇక్కడ కనిపిస్తూ ఉంటుంది స్వామి వారి యొక్క వేద మంత్రాల తో భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారి దర్శనం చేసుకోవడం కోరిన కోరికలు తీర్చే స్వామివారి యొక్క దర్శనంతో పాటు కళ్యాణ వేడుక చూసి వెళ్లడం ఎక్కడ జాతరలో ప్రత్యేకమైనటువంటి ఆకర్షణ..

**దుకాణాలు... అన్నదానాలు...**
తెలంగాణలో మహాశివరాత్రి సందర్భంగా అన్ని శివలయాలలో మహాశివరాత్రి ఉత్స వాలు ఘనంగా జరుగుతాయి తెల్లవారు జామున మొదలైన పూజలు అర్ధరాత్రి జరిగే కళ్యాణాలు ఈ ప్రాంతంలో అందరికీ సుపరిచితుని దీంతోపాటు మూతిగడ్డ వీరన్న జాతర ఎంతో ప్రాసిత్యం కలిగినటువంటి జాతరని తెలుసు ఇది గిరిజల్లా సాంప్రదా యంతో జరిగేటువంటి జాతర ఇక్కడ గిరిజనులు ఎక్కువగా ఈ యొక్క జాతరలో పాల్గొంటూ వారి బుక్కులు తీర్చుకోవటం గిరిజన సంప్రదాయాలతోనే స్వామి వారి యొక్క కళ్యాణ వేడుక జరగటం ఇక్కడ ప్రత్యేకం. ఈ కళ్యాణ వేడుకకు వచ్చిన వారందరికీ కూడా
భోజన ఏర్పాట్లు ప్రాథమిక సౌకర్యం మరుగుదొడ్లు ఇలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తూ ఎటువంటి అవాంతరాల ఏర్పకుండా పోలీస్ బందోబస్తు కూడా ఉంటుంది. పిల్లలు పెద్దలు అందరూ కూడా ఈ జాతరకు విచ్చేసి వారికి కావలసినటువంటి సామాగ్రి ని పోస్ట్ పిల్లలకు బొమ్మలను కోరుకుంటూ ఈ యొక్క జాతర ఆస్వాదం జరుగుతుంది. దుకాణ సముదాయాలు కల్యాణ కట్ట ఇలా అన్ని రకాల దుకాణాలు జాతరకు వచ్చినవారు ఏర్పాటు చేసుకుని సందడి సందడిగా దుకాణాలు ఉంటాయి మొక్కులు తీర్చుకునేవారు అక్కడే ఉంటూ ముక్కలు తీర్చుకుంటూ ఉంటారు గోదావరి లో స్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించు కుంటూ ఉంటారు.

ఏది ఏమైనా తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోతే గ్రామంలో జరిగే జాతర మాత్రం ప్రత్యేకం అని కచ్చితంగా చెప్పవచ్చు

## ట్రాఫిక్ సమస్యలకు చెల్లు..

మొదటిపేజీ తరువాయి

ఫ్లైఓవర్లు, అండర్ పాసులు, స్టీల్ బ్రిడ్జిలు నిర్మిస్తున్నా సరే.. రోజు రోజుకు పెరిగిపోతున్న జనాభా, అదే స్థాయిలో రోడ్డుపైకి వస్తున్న వాహనాల సంఖ్య పెరిగిపోతుండటంతో.. ట్రాఫిక్ సమస్య మాత్రం అలాగే ఉంటుంది. అయితే.. ఆఫీసులకు వెళ్లే వాళ్లు ఎక్కువగా కేబీఆర్ పార్కు చుట్టూ ఉన్న రోడ్ల గుండా వెళ్తున్నారు. అయితే.. ఈ మార్గంలో ఇప్పటివరకు ఎక్కడా ఎలాంటి ఫ్లైఓవర్లు లేకపోవటంతో.. ప్రజలు ఈ ప్రాంతంలో ఎక్కువ ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ విషయం గమనించిన ప్రభుత్వం.. భారీ ప్రాజెక్టును చేపట్టింది.

## జవాబు చెప్పుకోక మత రాజకీయాలు..

మొదటిపేజీ తరువాయి

మరో మాట తెలియదని విరుచుకుపడ్డారు.
'సూటిగా బండి సంజయ్‌ను అడుగుతున్నా... పట్టభద్రులకు మీరేం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు బీజేపీకి లేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎంతమందికి ఉద్యోగాలు ఇచ్చారు? ఎంత ఉపాధి కల్పించారు? ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మారు. ప్రైవేటీకరణ పేరుతో ఉన్న ఉద్యోగాలను ఊడగొట్టారు. దేవుని పేరుతో రాజకీయాలు చేసే బీజేపీ... దేవునికి వినియోగించే అగర్బత్తిల మీద కూడా జీఎస్టీ వేసింది. ఉన్నత విద్య మీద 18% జీఎస్టీ విధిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుంది. అలాంటి బీజేపీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదు. తెలంగాణ విభజన హామీలు అమలు కాలేదు. ఎన్నికలప్పుడే హిందూ ముస్లిం అని రెచ్చగొడతారు. బండి సంజయ్.. పాకిస్తాన్‌తో పోల్చి భారతదేశం గొప్పతనాన్ని తగ్గించొద్దు. పాకిస్తాన్‌తో పోల్చి దేశాన్ని కించపరచడం తప్ప మీరు దేశానికి చేసింది లేదు. దమ్ముంటే అభివృద్ధి ప్రాతిపదికన ఎన్నికల్లోకి రండి" అంటూ సవాల్ విసిరారు.ట్రైబల్ యూనివర్సిటీ పనులు కూడా మొదలుపెట్టలేనీ అసమర్థ కేంద్ర ప్రభుత్వం అంటూ విమర్శించారు. బండి సంజయ్‌కు చెప్పుకోవడానికి ఏం లేదని.. మాట్లాడడానికి రెండు మాటలు రావన్నారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేయాలనుకుంటే.. భారత సరిహద్దుల్లో ఉన్న సైనికుల మాదిరిగా యుద్ధంలో పాల్గొనాలని ఉచిత సలహా ఇచ్చారు. ఆకలి చావులు అంతర్గత సమస్యలతో దివాలా తీసిన పాకిస్తాన్‌తో పోల్చి.. దేశాన్ని అవమానపర్చవద్దన్నారు. పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని బండి సంజయ్ తగ్గిస్తున్నారని.. దేశ గౌరవాన్ని తగ్గిస్తున్న బండి సంజయ్‌ను బీజేపీ పెద్దలు నియంత్రించాలని డిమాండ్ చేశారు.'భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన భారతీయులంతా నా సోదరులే అన్న మీరు భారత రాజ్యాంగాన్ని కాపాడతానని చెప్పిన మీరు.. అధికారం కోసం విద్వేష ప్రసంగాల అవసరమా. మీరు చేసింది శూన్యం. పట్టభద్రులారా ఆలోచించండి విద్యా వేత్త నరేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించండి. సంవత్సరకాలంలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం. నరేందర్ రెడ్డిని గెలిపించి పనిచేసే ప్రభుత్వాన్ని సపోర్ట్ చేయండి. భావోద్వేగాలతో రాజకీయాలు చేసే బండి సంజయ్‌కు, బీజేపీకి గట్టిగా బుద్ధి చెప్పండి" అంటూ పిలుపునిచ్చారు.యువతను మత కొట్లాట వైపు మళ్లించి కేసులు నమోదు చేయించడమే బీజేపీ రాజకీ యం చేస్తోందన్నారు. టీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందే అని అన్నారు. జటిలమైనా ఎన్నో సమస్యలను పరిష్కరించిన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని స్పష్టం చేశారు. భారతదే శంలో యుద్ధ వాతావరణం సృష్టించే ప్రయత్నం మానుకో వాలని.. ఈ చిల్లర మాటలు మానేయాలని హితవుపలికారు. ఇలాంటి విద్వేషాపూరిత ప్రసంగాలు భారతీయుల ఐక్యతను దెబ్బతీస్తుందన్నారు. అన్ని రంగాల్లో వెనుకబడ్డ పాకిస్తాన్‌తో భారతదేశాన్ని పోల్చి దేశ గౌరవాన్ని కించపరుస్తున్నారని మండిపడ్డారు. అభివృద్ధి చెందిన దేశాలతో మనం పోల్చుకోవాలని మంత్రి సితక్క వ్యాఖ్యలు చేశారు.

## ఒబేసిటీ నియంత్రణ కోసం 10 మంది

మొదటిపేజీ తరువాయి

జబ్బులు, రక్తపోటుతో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లు వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారాలు, చక్కెర పానీయాలు, ఫాస్ట్ ఫుడ్ వంటి ఆహార పదార్థాలు బరువు పెరగడానికి కారణం అవుతున్నాయి. అలాగే అధిక నూనె వినియోగం ఊబకాయానికి ప్రధాన కారణం, ఎందుకంటే నూనెలు కేలరీలు అధికంగా ఉంటాయి, ఒక టేబుల్ స్పూన్ నూనె దాదాపు 120 కేలరీలు కలిగి ఉంటుంది. ఎక్కువ శుద్ధి చేసిన నూనెలను తీసుకోవడం, ముఖ్యంగా ట్రాన్స్ ఫ్యాట్స్, ఒమేగా-6 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉన్న నూనెను వాడటం వల్ల కొవ్వు అధికంగా పేరుకుపోయేలా చేస్తాయి. ఇది బరువు పెరగడానికి కారణం అవుతుంది. కాలక్రమేణా, అధిక నూనె వినియోగం జీవక్రియకు అంతరాయం కలిగిస్తుంది, చెడు కొలెస్ట్రాల్‌ను పెంచి, ఇన్సులిన్ నిరోధకతకు దోహదం చేస్తుంది. అందుకే ఊబకాయంపై పోరాటం గురించి ప్రధాని మోదీ తన మన్‌కీ బాత్‌లో ప్రస్తావించడమే కాకుండా.. ప్రజల కు అవగాహన కల్పించాలని ఓ పది మంది ప్రముఖులను నా మినేట్ చేశారు. చూడాలి మరి ఆ పది మంది ఎవరిని నామినేట్ చేస్తారో..


తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు

# ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ స్లిప్పుల పంపిణీ



**చిన్నకోడూర్, తెలంగాణ ముచ్చట్లు :** ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా చిన్నకోడూరు మండల కేంద్రం లో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోర్డినేటర్ గా వచ్చిన సిద్దిపేట కౌన్సిలర్ సాకి ఆనంద్ , జిల్లా ప్రధానకార్యదర్శి షాబోద్దీన్ కలిసి పట్టభద్రుల ఓటర్ లిస్టులు 25 గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రులు 27 వ తేదీ రోజున ఉదయం 8.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు ఓటు హక్కు కలిగి వున్నా ప్రతి పట్టభద్రులు తప్పకుండ వేయాలని కోరారు. ఓటు వేసే ముందు ఓటర్లకు ఏమన్నా సందేహాలు ఉంటే పోలింగ్ స్టేషన్ వద్ద అందుబాటులో వున్నా తమ కార్యకర్తలను సంప్రదించలని కోరారు కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సి సెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతి రెడ్డి, ఫిషర్మెన్ జిల్లా కార్యదర్శి గుండు వెంకట్ యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, వాసరి అజయ్,జిల్లా కార్యదర్శి జెల్ల అజయ్,ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టపర్తి చందు, నక్క రాజు, తాళ్లపల్లి రాజు,బర్ల స్వామి,ఎగుర్ల రాములు,బత్తుల మల్లేశం, కూన శ్రీను,నాయకులు కనకరాజు, నముండ్ల వినోద్,కొమ్ము రాజు,మిట్టపల్లి మహేష్, కోనేటి కరుణాకర్, అరుకలా శ్రీకాంత్, జంగిటి బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ అభ్యర్థిని గెలిపించుకుంటాం



**చిన్నకోడూర్ తెలంగాణ ముచ్చట్లు :** బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి సి .అంజిరెడ్డిని బిజెపి నాయకులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ .చిన్నకోడూరు మండల అధికార ప్రతినిధి ఎనుముల సాయి కిరణ్. బీజేవైఎం చిన్నకోడూరు మండలం ఉపాధ్యక్షుడు నిమ్మల అరుణ్, చిన్నకోడూరు మండల కార్యదర్శి గొల్లపల్లి రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాత ఇసుక విధానాన్నే కొనసాగించాలి

**ములుగు, తెలంగాణ ముచ్చట్లు :** ప్రభుత్వం తెస్తున్న నూతన ఇసుక పాలసీలో షెడ్యూల్ చట్టాలకు లోబడి ఉండాలని పరస్పర గిరిజన సహకార సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మంగళవారం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు,ముర్రం రాజేష్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆదివాసీ ఇసుక సొసైటీ అసోసియేషన్ నాయకులు ముర్రం రామలక్ష్మి, వాసం రజిని, సభక కుమారి, పద్మ, అన్ని సంఘాల సభ్యులు కలెక్టర్ దివాకర టిఎస్‌ని కలిశారు. పాత ఇసుక పాలసిని కొనసాగించాలని వినతిపత్రం అందజేశారు. కొత్త విధానంలో కాంట్రాక్టర్‌ని తెస్తే ఆదివాసీ ఇసుక సొసైటీలు నిర్వీర్యం అవుతాయని అన్నారు. ఆదివాసీ సంఘాలకు మైనింగ్ నిర్వహణ ఇవ్వడం కారణంగా ఆదివాసీలు ఆర్థికంగా బలోపేతం అవుతారని వివరించారు. సీనరేజ్ నిధులను డీఎంఎఫ్‌టీకి కేటాయించడం సరికాదన్నారు. మైనింగ్ జరిగే ప్రభావిత ప్రాంతాలలో అభివృద్ధి నిలిచిందన్నారు. సీనరేజ్ నిధులను స్థానిక గ్రామపంచాయతీ లకు కేటాయించాలని పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరుల పట్టా భూముల్లో మైనింగ్ అనుమతులు ఇవ్వొద్దని పేర్కొన్నారు. సొసైటిలకు జీత భాత్యాలుగా షేర్ క్యాపిటల్ ప్రతి కిబిక్ మీటర్ కి మూడు రూపాయలు చెల్లించాలని అన్నారు. కిబిక్ మీటర్ కి ఇస్తున్న 220 రూపాయలు సరిపోవడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా 500 రూపాయల వరకు పెంచాలని కోరినారు. డంపింగ్ యార్డ్ కి యాభై వేలు చెల్లించాలన్నారు. కలెక్టర్ దివాకర టి ఎస్ స్పందిస్తూ షెడ్యూల్ ప్రాంతం లో ఇసుక విధానం లో ఎటువంటి మార్పులు ఉండక పోవచ్చు అన్నారు. గిరిజన చట్టాలకు అనుగుణంగానే ఉంటుందని సొసైటీ సభ్యులకు వివరించారు. వినతిపత్రాన్ని ప్రభుత్వానికి సిఫారస్సు చేస్తానని తెలిపారు. గిరిజన చట్టాలకు ఎటువంటి విఘాతం కలగదు అన్నారు. వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన రెండు వందలమంది ఇసుక సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

**నర్సంపేట, తెలంగాణ ముచ్చట్లు :** ప్రజా సమస్యలపై సమాజం పురోగతిపై సమగ్ర అవగాహన కలిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డికి ఎంసిపిఐ(యు) సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్లు నర్సిరెడ్డికి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి పోరాడే ప్రజా గొంతుకను గెలిపించుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కోరారు. సమస్యలపై అవగాహన లేని అవినీతి అవకాశవాద అభ్యర్థులను ఓడించాలని పిలుపునిచ్చారు. నర్సంపేట పార్టీ కార్యాలయంలో జరిగిన జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వరంగల్ ఖమ్మం నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న టిఎస్ యుటిఎఫ్ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఆరేళ్ల పాటు ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం శాసన మండలి లో ప్రశ్నించి, సమస్యల పరిష్కారానికి గత బిఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లో ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారులతో చర్చించి ఉపాధ్యాయుల పిఆర్ సి, పదోన్నతులు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. తన పదవికాలంలో ఆరేళ్ల పాటు రెగ్యులర్, కాంట్రాక్ట్ , అవుట్ సోర్సింగ్ లో విద్యా రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల ను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి వాటి పరిష్కారం కోసం పనిచేశానని అన్నారు. గతంలో లో కెసిఆర్ ప్రభుత్వం 7.5% పిఆర్సి ఇస్తామంటె 30% సాధించడంలో వారు ప్రధాన పాత్ర పోషించారని అన్నారు. పాఠశాలలలో మరమ్మత్తులు, అదనపు గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఆరేళ్ల పదవి కాలంలో ప్రభుత్వం తనకు కేటాయించిన తొమ్మిది కోట్ల రూపాయలు విద్యారంగానికి కేటాయించేటట్లు చేసిన ఘనత వారిదే అన్నారు పాఠశాలలో పారిశుధ్య పనుల కోసం నెలకు పదివేల నుండి ఇరవై వేల రూపాయల వరకు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఒప్పించినట్లు చెప్పారు.

# వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలి

**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు :**

వేసవిలో నీటి ఎద్దడి లేకుండా నీటి సరఫరా జరగాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. వరంగల్ పరిధి 34 వ డివిజన్ శివ నగర్ లో మంగళవారం బల్దియా కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ సంధ్య రాణితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి చివరి ఇంటి వరకు నీటి సరఫరా జరుగుతున్న తీరును కలెక్టర్ స్థానికులను నేరుగా అడిగి తెలుసుకొగా నీటి సరఫరాను పరిశీలించి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనుల కారణం గా చివరి పాయింట్( టైయిల్ ఎండ్) వరకు నీటి సరఫరా లో కొంత అంతరాయం జరిగినప్పటికీ స్థానికుల అవసరాల మేరకు బల్దియా నుండి నీటి ట్యాంకర్ ల ద్వారా నీటిని సరఫరా చేయడం జరిగిందని ఇటీవల స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి కావడం జరిగిన నేపథ్యం లో నీటి సరఫరా ను పునరుద్ధరణ చేయడం జరిగిందని ప్రస్తుత నీటి సరఫరా తీరుపై

ఎప్పటికపుడు అధికారులను అడిగి తెలుసుకోవడం జరుగుతున్నదని కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. స్థానికంగా ఉన్న టైయిల్ ఎండ్ ప్రజలతో కలెక్టర్ నేరుగా మాట్లాడిన నేపథ్యం లో గతంలో నీటి సరఫరాలో సమస్య ఉండేదని, ప్రస్తుతం నీటి సరఫరా బాగుందని స్థానికులు రాజమణి, సక్కుబాయి లు హర్షం వ్యక్తం చేశారు. ప్రతి రోజు వాటర్ సప్లై పర్యవేక్షిస్తున్న బల్దియా ఏఈ హరి కుమార్ నీటి సరఫరా జరుగుతున్న తీరు పై వాకబు చేయడం పట్ల ఏఈ ని ప్రశంసిసచారు.

ఈ సందర్భం గా స్ట్రాం వాటర్ డ్రైన్ నిర్మాణ పనులను పరిశీలించి ఇట్టి పనులు పూర్తి కావన్నాయని తద్వారా శివ నగర్ ప్రాంతం లో వేసవి కాలం లో నీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకు ముందు దేశాయి పేటలో బల్దియాచే నిర్వహించబడుతున్న ప్రతాపరుద్ర ఫిల్టర్ బెడ్‌లో కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి నీటి సరఫరా జరుగుతున్న తీరు తో పాటు ధర్మసాగర్ నుండి ఫిల్టర్ బెడ్ కు ఎంత రా వాటర్ చేరుతుంది?

నీటి శుద్ధీకరణ కు ఎంత నిష్పత్తిలో రసాయనాలు కలుపుతారు తదితర విషయాల్ని అధికారులు సిబ్బందిని అడిగి



తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో బల్దియా ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సిఏంహెచ్ఓ డా. రాజారెడ్డి ఏంహెచ్ఓ డా.రాజేష్ ఈఈ శ్రీనివాస్ డిఈ రాజ్ కుమార్ శానిటరీ సూపర్ వైజర్ భాస్కర్ ఏఈలు హరి కుమార్ మొజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో లే అవుట్ కమిటీ సమావేశం

**వరంగల్ తెలంగాణ ముచ్చట్లు :**



వరంగల్ జిల్లాలో లేఅవుట్ అనుమతుల కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధ్యక్షతన లేఆవుట్ కమిటీ సమావేశం మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా జిడబ్ల్యూ ఎంసీ పరిధిలో ఒక , నర్సంపేట మునిసిపల్ పరిధిలో రెండు లే అవుట్ అనుమతుల కోసం ప్రతిపాదన రాగా వాటిని కమిటీ నిబంధనల ననుసరించి పరిశీలించి, సమావేశంలో చర్చించి అనుమతి మంజూరు చేసింది.ఈ సమావేశంలో జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిటిసిపి జ్యోతి, జిడబ్ల్యూ ఎంసీ ఆదనవు కమిషనర్ జోనా, సిటీ ప్లానర్ రవీందర్, జిల్లా రోడ్ల భవనాల అధికారి, డిటిసిపి, ఇరిగేషన్ శాఖ, ల్యాండ్స్ సర్వే విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో చెలగాటమాడుతున్న విద్యుత్ అధికారులు

**సర్పంచ్‌ల ఫోరం మొగుళ్లపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి**



**మొగుళ్లపల్లి, తెలంగాణ ముచ్చట్లు :** జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని విద్యుత్ అధికారులు రైతులతో చెలగాటం ఆడుతున్నారని సర్పంచుల ఫోరం మొగుళ్ళపల్లి మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసలే వేసవి సమీపించి భూగర్భ జలాలు అడుగంటకుపోతున్న తరుణంలో, కరెంటు కోతలతో రైతన్నలు ఇబ్బం దులు పడుతున్నారని, రైతులు వేసిన వేసంగి పంటలు చేతికొచ్చే సమయంలో కరెంటు కోతల తో..రైతన్నలు ఇబ్బందులు పడుతున్నారని ఆందో ళన వ్యక్తం చేశారు. నాడు బీఆర్ఎస్ పాలనలో.. కేసీఆర్ నాయకత్వంలో రైతులకు సాగునీరు, త్రాగునీరు, నిరంతర విద్యుత్ నందించి..వేసవిలో రైతులు ఏలాంటి ఇబ్బందులు పడకుండా పరి పాలన కొనసాగిస్తే..నేడు కాంగ్రెస్ పాలన మొత్తం రైతాంగానికి వ్యతిరేకంగా ఉందని, నాడు మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాలతో రాష్ట్రంలో గల గ్రామాల్లోని వాగులు, వంకలు, చెరువులు, కుంటలలో నీటిని నింపి రైతంగానికి, ప్రజలకు సాగునీరు, తాగునీటినందిస్తే..నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో.. రాష్ట్రంలో కరువు ఛాయలు అల ముకున్నాయని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి రైతులకు నిరంతర విద్యుత్ సరఫరానందించి..పంటలు ఎండిపోకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారెడ్డి గుర్తు చేశారు.

# అధికారుల స్పందన బాగుంది

**వరంగల్, తెంగాణ ముచ్చట్లు :**



స్ట్రాం డ్రైన్ నిర్మించే క్రమంలో నీటి పైపులు దెబ్బతిని సరఫరా లో అంతరాయం కలిగినపుడు నీటి సమస్య లేకుండా అధికారులు వెంటనే స్పందించి నీటి ట్యాంకర్‌లను పంపించి త్రాగు నీటికి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారని స్థానికురాలు రాజమణి అన్నారు. ఏదైనా అనివార్య కారణాల వల్ల నీటి సరఫరాలో ఆటంకాలు ఏర్పడితే అధికారులు వెంటనే స్పందించి సహకరించారన్నారు.

# మణుగూరు ఆర్టీసీ డిపోలో ఉద్యోగాలు

**భద్రాద్రి ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు :**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఆర్టీసీ డిపోలో బస్సులు నడుపుటకు 19 డ్రైవర్లు కావాలని డిపో నిర్వాహకులు తెలిపారు. ఔట్సోర్సింగ్ పద్ధతిలో తీసుకుంటామన్నారు. నెల జీతం 21000/- ఉంటుందన్నారు. ప్రతి ట్రిప్పు మామూలు వంద రూపాయలు. పని సమయం - ప్రతి రోజు 8 గంటలు ఉంటుందన్నారు. నెలకు 26 మస్టర్లు నాలుగు రోజులు సెలవులు ఉంటాయన్నారు. హెవీ ట్రాన్స్పోర్ట్ లైసెన్స్ పొంది కనీసం మూడు సంవత్సరాలు అనుభవం ఉండాలని, ఎత్తు 160 సెంటీమీటర్లు(5’3”) తగ్గకూడదన్నారు. సెలక్షన్ ఖమ్మం ఆర్ఎం ఆఫీస్‌లో ఉంటుంది. సెలెక్ట్ అయిన వారిని 15 రోజులు డిపార్ట్మెంట్ నుంచి ట్రైనింగ్ ఇస్తారని, ట్రైనింగ్ సమయంలో భోజన వసతి తో పాటు 200 రూపాయల మామూలు ఇవ్వబడుతుందని, మరిన్ని వివరములకు 8125432301, 9391887069, నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

# యువతను మోసం చేస్తున్న బీజేపీ

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**వరంగల్, తెలంగాణ ముచ్చట్లు :**

ధర్మారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం రోజున ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేంద్రంలో అధికారంలో ఉండి తెలంగాణలో చేసిన అభివృద్ధి ఏమిటో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చెప్పాలని, దేవుడి పేరు చెప్పి ఓట్లు అడిగే పార్టీ మాది కాదని,చేసిన పనిని చెప్పుకొని ఓట్లు అడిగే పార్టీ మాదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం యువతను ఆదుకుంటాం 2 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పి అధికారంలో కొనసాగడం జరుగు తుందని,ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క నిరుద్యోగికి ఉద్యోగం ఇవ్వలేదని, నీళ్లు,నిధులు నియా మకాలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకుంటే అప్పుడు అధికారంలోకి వచ్చిన బి.ఆర్ ఎస్ పార్టీ నిరుగ్యోగుల గురించి కనీసం పట్టించుకోలేదని, ఏ ప్రభుత్వం చెయ్యలేని విధంగా అధికారంలోకి వచ్చిన 14 నెలల లోపల 56 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందుతుందని, ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేసి యువతకు అండగా ఉండటం జరుగుతుందని,పట్టభద్రులైన ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆలోచించి నరేందర్ రెడ్డి సీరియల్ నెంబర్ 2 పైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంటపొలంలో 20 లక్షలు

**నల్గోండ, తెలంగాణ ముచ్చట్లు :**

నల్గొండ జిల్లా దామచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో పొలానికి వెళ్లిన ఓ రైతుకు రూ.20 లక్షల విలువైన 500 నోట్ల కట్టలు కనిపించాయి. నోట్లపై చిల్డ్రన్స్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అని ముద్రించి ఉండటంతో ఇది దొంగ నోట్లు ముద్రించే వారి పనే అయి ఉంటుందని భావించి పోలీసులకు ఫిర్యాదు చేసారు. నకిలీ నోట్లు ముద్రించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# పోలీసు వాహనం బోల్తా.. నలుగురికి గాయాలు

**సంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :**

పటాన్చెరు ఓఆర్ఆర్ ఎగ్జిట్ 3 వద్ద పోలీసు వాహనం బోల్తా పడింది. పోలీస్ వాహనంలో ఉన్న నలుగు రు సిబ్బందికి తీవ్ర గాయాలు అయ్యాయి. టైరు బ్లాస్ట్ కావడంతో వాహనం బోల్తా పడింది. వాహనం సైబరాబాద్ కమిషనరేట్ చెందింది. సైబరాబాద్ కమిషనరేట్ నుండి సంగారెడ్డి జైలుకు వెళ్తుండగా ఘటన జరిగింది.

# బీఆర్ఎస్‌లో మంత్రి పదవులు అమ్ముకున్నారు

**మెదక్, తెలంగాణ ముచ్చట్లు :**

నర్సాపూర్ లో కాంగ్రెస్ నేతలు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఏఐసిసి సెక్రటరీ విష్ణునాథ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమం తరావు,, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, నీలం మధు తదితరులు పాల్గోన్నారు. విష్ణునాథ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పని అయిపోయిందని చెప్పడానికి ఈ ఎన్నికలే నిదర్శనం. బలమైన నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, కవిత ఉన్న చోట ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను ఎందుకు పెట్టలేదు. బీజేపీని గెలిపించడానికే ఇక్కడ అభ్యర్థిని పెట్టలేదు. ప్రజలు బీఆర్ఎప్ చేసే పనులన్నీ గమనిస్తున్నారు. పదేళ్ళలో కేసీఆర్ ఇవ్వలేని ఉద్యోగాలు ఏడాదిలోనే రేవంత్ రెడ్డి ఇచ్చారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను కులాలుగా విభజించి రాజకీయాలు చేశాడు. బీసీల కులగణన చేయడం మంచిది.. చాలా మంది వెనుకబడి ఉన్నారు. కానీ బీసీల్లో కులాలుగా విడిపోకుండా బీసీలందరు ఒక్కటై ఉండాలి. ఎంపీ ఎన్నికల్లో నీలం మధు ముదిరాజ్ పేరుతో ప్రచారం చేసుకుంటే మిగతా బీసీ కులాలు ఓటేయకుంటే ఓడిపోయారు.

# ఫ్యూచర్ సిటీ కోసం పక్కా కసరత్తు

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ల వరుసలో నాలుగో సిటీగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయాలన్న సీఎం రేవంత్ రెడ్డి దార్శనికత దిశగా అడుగులు పడుతు న్నాయి. ఇది కాలుష్యరహిత గ్రీన్ సిటీగా ప్రపంచంలోనే అద్భుత నగరాల సరసన చేరాలన్నది ఆయన సంకల్పం. ఇందులో భాగంగా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో రైల్ సంస్థ హెచ్ఎండీఏ, టీజీఐఐసీలతో కలిసి మెట్రో రైల్ విస్తరణ ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఫ్యూచర్ సిటీకి అనువుగా గ్రీన్ కారిడార్ లను అభివృద్ధి చేసి, అంతర్జాతీయ విమానాశ్రయం నుండి త్వరితగతిన సులభంగా ఫ్యూచర్ సిటీకి చేరుకునే ప్రణాళిక ఉండాలన్నది సీఎం ఆలోచన. ఈ ఆలోచనలు వాస్తవరూపం దాల్చేందుకు కసరత్తు చేస్తున్నామని, దాదాపు పదిహేను వేల ఎకరాలలో విస్తరించనున్న భవిష్యనగరిని కాలుష్యరహిత నగరంగా రూపొందించడంలో, దానికి అంతర్జాతీయ స్థాయి ప్రయాణ సౌకర్యాలు కల్పించడంలో మెట్రో రైలుతో కూడిన ఈ గ్రీన్ కారిడార్ ప్రముఖ పాత్ర వహిస్తుందని హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ శ్రీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ఇవాళ ఎయిర్ పోర్ట్ నుండి మీర్ ఖాన్ పేట్ లో నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు మెట్రో కారిడార్ డీపీఆర్ తయారీకై జరుగుతున్న సర్వే పనులను మెట్రో ఎండీ తన క్షేత్రస్థాయి పర్యటనలో పరిశీలించి అనేక సూచనలు చేశారు. కొంగర కలాన్ దాటిన తరువాత ప్రస్తుతం రోడ్ లేకపోవడం వల్ల కాలినడకన కొండలు, గుట్టలు దాటుకొని ఆయన ఈ క్షేత్ర పర్యటన జరిపారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్యూచర్ సిటీకి వెళ్లే మెట్రో మార్గం దాదాపు 40 కిలోమీటర్లు ఉంటుందని, అది ఎయిర్ పోర్ట్ టెర్మినల్ నుండి మొదలై, కొత్తగా ఏర్పరచబోయే మెట్రో రైల్ డిపో పక్క నుండి ఎయిర్ పోర్ట్ సరిహద్దు గోడ వెంబడి ఎలివేటెడ్ మార్గంగా మన్సాన్ పల్లి రోడ్డు గుండా 5 కిలోమీటర్లు ముందుకు సాగాక పెద్ద గొల్కోండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ కి చేరుతుందని మెట్రో ఎండీ తెలిపారు. ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా అక్కడ బహదూర్ గుడా లో ఉన్న దాదాపు 1000 నుండి 1500 ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక అంతర్జాతీయ స్థాయి కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తోడ్పడేలా బహదూర్ గూడ, పెద్ద గోల్కొండలలో రెండు మెట్రో స్టేషన్లను అత్యంత ఆకర్షణీయంగా అభివృద్ధి చేస్తామని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. పెద్ద గోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నుండి తుక్కుగూడ ఎగ్జిట్ మీదుగా రావిర్యాల్ ఎగ్జిట్ వరకు దాదాపు 14 కిలోమీటర్ల పొడవున ఈ మెట్రో మార్గాన్ని ఎలివేటెడ్ మెట్రో మార్గంగా ఓఆర్ఆర్ లో మెట్రో రైల్ కి కేటాయించిన భాగంలో తక్కువ ఎత్తులో నిర్మిస్తామని ఆయన తెలిపారు. రావిర్యాల్ ఎగ్జిట్ నుండి ఇప్పటికే నిర్మాణంలో ఉన్న స్కిల్ యూనివర్సిటీ వరకు దాదాపు 22 కిలోమీటర్లు కొంగరకలాన్, లేమూర్, తిమ్మాపూర్, రాచలూరు, గుమ్మడవెల్లి, పంజగుడా, మీర్ ఖాన్ పేట్ వరకు హెచ్ఎండీఏ వారు 100 మీటర్లు ( 328 అడుగులు) వెడల్పున నిర్మించే గ్రీన్ ఫీల్డ్ రహదారి మధ్యలో 22 మీటర్లు (72 అడుగులు) మెట్రో రైల్ కి కేటాయించబడిందని, ఈ కేటాయించబడిన రోడ్ మధ్య స్థలంలో మెట్రో రైల్ కారిడార్ 'ఎట్ గ్రేడ్' (భూ తలంపై) మెట్రోగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ విశాలమైన రోడ్ మధ్యలో అదే లెవెల్ లో మెట్రో రైల్ ఉంటే దానికి ఇరువైపులా మూడు లేన్ల ప్రధాన రహదారి ఉంటుందని, మెట్రోను, ప్రధాన రహదారిని విభజిస్తూ ఆకర్షణీయమైన చెట్లను, గ్రీనరీని అభివృద్ధి చేస్తామని, ప్రధాన రహదారికి ఇరువైపులా మరల రెండు సర్వీస్ రోడ్లను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు గత అనుభవాన్ని గుర్తు చేసుకుంటూ, వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఓఆర్ఆర్ నిర్మిస్తున్నప్పుడు ఓఆర్ఆర్ లో అంతర్భాగంగా భవిష్యత్ లో నిర్మించబోయే మెట్రో కి తగినంత స్థలాన్ని కేటాయించాలన్న అప్పటి తన ప్రతిపాదనను డాక్టర్ వైఎస్ఆర్ అంగీకరించి ఓఆర్ఆర్ లో 20 మీటర్లు మెట్రోకి కేటాయించడం జరిగిందని మెట్రో ఎండీ తెలిపారు. అప్పట్లో అనేక మంది ఓఆర్ఆర్, మెట్రో వంటి బృహత్ ప్రణాళికలు కేవలం కాగితాలకే పరిమితమవుతాయని, అవి ఆచరణ సాధ్యం కాదని అపహాస్యం చేసినా, ఈ రోజు ఓఆర్ఆర్, మెట్రో రెండూ కూడా కార్యరూపం దాల్చాయని అయన చెప్పారు. వీటివల్ల హైదరాబాద్ ఒక అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చెంది, ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలను, పెట్టుబడులను ఆకర్షిస్తోందని.. ఏవిధంగా అయితే ప్రపంచంలో ప్రప్రథమంగా 22 వేల కోట్ల రూపాయలతో మెట్రో మొదటి దశను 69 కిలోమీటర్ల మేర పీపీపీ పద్ధతిన విజయవంతంగా పూర్తి చేశామో, అదే విధంగా ఈ ప్రణాళికలను కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దార్శనికతతో కార్యరూపం దాల్చేలా హెచ్ఎండీఏ, టీజీఐఐసి, మెట్రో రైల్ సంస్థలు సంయుక్తంగా కృషి చేస్తాయని ఆయన అన్నారు. నార్త్ సిటీ లోని మేడ్చల్, శామీర్ పేట్ కారిడార్లతో పాటు, ఈ ఫ్యూచర్ సిటీ మెట్రో కారిడార్ డీపీఆర్ కూడా ఈ మార్చి నెలాఖరుకు పూర్తి చేసి, రాష్ట్ర ప్రభుత్వ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వానికి వీటిని సమర్పిస్తామని ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. క్షేత్ర పరిశీలనలో సంబంధిత ఇంజినీర్లు, అధికారులు పాల్గొన్నారు..

# శివరాత్రి నుంచి అంబర్ పేట ఫ్లైఓవర్ ఓపెన్

**పరిశీలించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిమంగళవారం నాడు అంబర్ పేట్ ఫ్లైఓవర్ పై నడుస్తూ పరిశీలించారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ 'చాదర్ ఘట్ నుంచి వరంగల్‌కు వెళ్లే జాతీయ రహదారికి గతంలో ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో రోడ్డు వైండింగ్ చేయడం జరిగింది. అంబర్ పేట చే నెంబర్ వద్ద రెండు వైపులా శ్మశాన వాటిక ఉండటంతో రోడ్డు వైండింగ్ కుదరలేదు. నేను అంబర్ పేట శాసనసభ్యుడిగా, ఎంపీగా చొరవ తీసుకొని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి.. శ్మశాన వాటిక ఉన్నందున ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలని కోరాను. ఈ మార్గంలో విపరీతమైన రద్దీ ఉంటుంది. స్థానిక ప్రజలు కూడా నిత్యం ట్రాఫిక్ సమస్యతో ఇబ్బంది పడుతుంటారు. ఈ జాతీయ రహదారి గుండా వెళ్లే వరంగల్, ఖమ్మం ప్రజలు కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లైఓవర్ మంజూరు చేయాలని ప్రధాని మంత్రిని అడిగినప్పుడు ఆయన వెంటనే ఒప్పుకొని మంజూరు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కానీ ఈ ఫ్లైఓవర్ నిర్మాణానికి పూర్తిగా సహకరించి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే.. భూసేకరణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోనిది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి.. మిగతా ఐదు చోట్ల భూసేకరణ చేసి సహకరించాల్సిన అవసరం ఉంది. ఒకచోట భూసేకరణకు సంబంధించి రూ.2 కోట్ల 51 లక్షలు చెక్కు తీసుకున్న తర్వాత కూడా భూసేకరణకు స్థలం నేషనల్ హైవే అథారిటీకి అప్పగించలేదు. దాన్ని త్వరగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి. జీహెచ్ఎంసీ, నేషనల్ హైవే అధికారులతో ఇటీవల నేను ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఫ్లైఓవర్ కింద మంచి రోడ్డు వేయడంతోపాటు, గ్రీనరీ, బ్యూటిఫికేషన్ చేయాలని నేను అధికారులను సూచించాను. అప్పుడు వాళ్లు స్పందిస్తూ ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా సాధ్యం కాదని చెప్పారు. అప్పుడు నేను స్పందిస్తూ.. ఫ్లైఓవర్ పనులు పూర్తి చేసి ట్రాఫిక్ ను పైనుంచి పంపి.. కింద రోడ్డు, బ్యూటిఫికేషన్ పనులు చేయాలని సూచించాను. కాబట్టి మిగిలిపోయిన ఆరు చోట్ల కూడా రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసి నేషనల్ హైవే అథారిటీకి అప్పగిస్తే ఫ్లైఓవర్ పనులు త్వరగా పూర్తి చేస్తాం. ఈ శివరాత్రి నుంచి ఫ్లైఓవర్ మీనుంచి ట్రాఫిక్ వదిలి, కింద రోడ్డు నిర్మాణం, బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలని నేను అధికారులను ఆదేశించాను. ఈ ఫ్లైఓవర్కు సంబంధించి నేను గతంలో కేసీఆర్ కు, ఇప్పుడు రేవంత్ రెడ్డికి అనేక ఉత్తరాలు రాశాను. భూసేకరణ ను వేగవంతం చేయాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేశాను. ప్రభుత్వం వెంటనే స్పందించి.. మిగిలిపోయిన ఆరు చోట్ల భూసేకరణను చేపట్టాలని నేను కోరుతున్నాను. ఈ ఫ్లైఓవర్ కోసం ఇప్పటి వరకు రూ.338 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. ఏండ్ల తరబడి ట్రాఫిక్ కష్టాలకు రేపటి శివరాత్రితో కొంత ఉపశమనం కలుగుతుందని అన్నారు.

# వారి నిర్లక్ష్యమే-వీరికి శాపం

**మహబూబ్ నగర్ తెలంగాణ ముచ్చట్లు**

నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో శ్రీశైలం ప్రాజెక్టును అనుకుని నిర్మిస్తున్న ఎస్ ఎల్ బీసీ టన్నెల్ . టన్నెల్‌లో చిక్కుకున్న వివిధ రాష్ట్రాలకు చెందిన 8 మంది కార్మికులు క్షేమంగా బయటపడతారా, లేదా ఇదే ఉత్కంఠత సర్వత్రా నెలకొంది. అయితే ఈ ప్రమాదం ఏదో కాకతాళియంగా జరిగింది కాదు. ప్రకృతి ప్రకోపమో కాదు, కేవలం నిర్లక్ష్యం. ఎస్ ఎల్ బీసీ ని ఆది నుంచి వెంటాడుతున్న నిర్లక్ష్యం. ఇదే ఈరోజు ఎనిమిది మంది ప్రాణాలను డేంజర్‌లో నెట్టింది. వారు ప్రాణాలతో బతికిబట్టకట్టడమంటే సాధారణ విషయం కాదు. అందుకే ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్, హైడ్రా ఇలా కేంద్ర, రాష్ట్ర బలగాలు, నిపుణులు గత మూడు రోజులుగా కార్మికులను ప్రాణాలతో టన్నెల్ నుంచి బయటకు తెచ్చిందుకు చేయని ప్రయత్నం లేదు. ఎప్పుడు ఆపరేషన్ సక్సెస్ అవుతుందో తెలియని అయోమయం ఓ వైపు, లోపల చిక్కుకున్న వారు క్షేమంగా ఉండాలని, తిరిగి ప్రాణాలతో తమ చెంతకు చేరాలని కుటుంబ సభ్యుల ప్రార్థనలు మరోవైపు, ఇలా దోమలపెంటలో ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. ఆదిలోనే హంసపాదు అన్నట్లు ఎస్ ఎల్ బీసీ శంకుస్థాన మొదలు నేటి వరకూ అన్ని అవాంతరాలే. అంచానలకు మించి అవరోధాలే ఎదురవుతూనే ఉన్నాయి. శ్రీశైలం ద్వారా 30 టిఎంసీల కృష్ణా నీటిని టన్నెల్ ద్వారా తరలించిన తెలంగాణలో 4లక్షల ఎకరాలకు సాగునీటితోపాటు , హైదరాబాద్ కు త్రాగునీటి కష్టాలను తీర్చాలనే సంకల్పంతో 2004లో ఎస్ ఎల్ బీసీ శంకుస్థాన చేసి, పనులు ప్రారంభించారు. నాలుగేళ్లలో టెన్నెల్ తవ్వకం పూర్తి చేసి నీటిని టెన్నెల్ మార్గం ద్వారా ప్రధాన కాలువలు,అటు నుండి వ్యవసాయ భూములకు తరలించాలి. కాని నాలుగేళ్లలో నిర్మాణం పూర్తి చేసుకోవాల్సిన ఎస్ ఎల్ బీసీ నేటికి రెండు దశాబ్ధాలు, ఏకంగా ఇరవై ఏళ్లు దాటినా నేటికీ పనులు ముందుకు సాగడం లేదు. అవాంతరాలే ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా టన్నెల్‌లో 14 కిలోమీటర్ వద్ద పైభాగం విరిగిపడటంతో అప్పటికే పనిలో ఉన్న 50 మంది కార్మికులు ప్రాణాలు అరచేతపట్టుకుని పరుగులు పెడుతూ మిగతావారు తప్పించుకుని బయటకు రాగా, 8 మంది ఇంకా లోపలే మృత్యువుతో పోరాడుతున్నారు.టన్నెల్ మార్గంలో గత కొద్ది నెలలుగా ముఖ్యంగా పైకప్పు భాగంలో లీకేజ్ జరుగుతోంది. ఆ లీకేజ్‌ని తాత్కాలికంగా కాంక్రీట్ వేసి ఆపే ప్రయత్నం చేశారు. కొంత వరకు లీకేజి ఆగినట్లు కనిపించినా, పూర్తిగా ఆగకపోవడంతో అమాంతం కూలే పరిస్థితి వచ్చిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు నాలుగేళ్ల క్రితం టన్నెల్‌లో పని చేసే బోరింగ్ మిషన్ పాడైతే దానిని రిపేరు చేయడానికి ఏకంగా నాలుగేళ్ల సమయం పట్టింది. ఆ తరువాత కొత్త బోరింగ్ మిషన్ అమర్చి కేవలం కిలోమీటర్లు తవ్వగానే అది కాస్తా చెడి పోయింది. ఆ తరువాత 2023 జనవరి నుంచి అనివార్య కారణాల వల్ల అవుట్ లెట్ పనులు ఆగిపోయాయి. మట్టి రాళ్లు అడ్డుగా పడిపోవడంతో పనులు ముందుకు సాగలేదు. టన్నెల్ బోరింగ్ మిషన్ మూడేళ్లుగా నీటిలో ఉండిపోయింది.

ఇలా ఒకటేమిటి ఎస్ ఎల్ బీసీ ప్రారంభమైన నాటి నుంచి అన్ని అడ్డంకులే, అంతేకాదు అంచనా వ్యయం కూడా ఊహలకందని స్థాయిలో పెరిగిపోయింది. 2024లో 1925 కోట్ల రూపాయలున్న అంచనా వ్యయం ఇప్పుడు ఏకంగా 4637 కోట్లకు చేరుకుంది. ఎట్టకేలకు 2026 నాటికైనా పూర్తి చేయాలని సంకల్పంతో ముందుకెళ్తుంటే, ఇదిగో ఇలా ఊహించని పెను ఉపద్రవం మళ్లీ బ్రేక్ వేసింది.

ఇలా సంకల్పం మంచిదైనా, మారుతున్న ప్రభుత్వాల నిర్లక్ష్యంఎస్ ఎల్ బీసీ పాలిట శాపంగా మారింది.

# ఆహారం సరిగ్గా ఇవ్వడం లేదని బాలింతల నిరసన

**సంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :**

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు వంద పడకల ఏరియా ఆస్పత్రిలో మెటర్నేటి వార్డ్ బాలింతలు నిరసన వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. ప్రవేటు ఆస్పత్రికి లో చేరడానికి డబ్బులేక ప్రభుత్వ ఆస్పత్రికి వస్తే ఆస్పత్రి అవినీతిమయంగా ఉందని కాన్పుకు అక్షరాలా ఏడు వేల రూపాయలు తీసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాన్ కు డబ్బులు అడిగారు. పుట్టిన పిల్లాడిని చూపించి అయిదు వందలు అడిగి తీసుకొన్నారు. సెలెన్ బాటిల్ పెడితే రెండు వందల తీసుకొన్నారు. ఇలా వందల రూపాయలు దోచుకొంటున్నారని బాలింతలు ఆవేదన వ్యక్తంచేశారు. ఆహారం సైతం సరియైన సమయానికి ఇవ్వడం లేదని ఉదయం ఇవ్వాల్సిన టిఫిన్ 11 గంటలకు ఇస్తున్నారని భోజనంలో పురుగులు ఉండడం తో పాటు అన్నం సరిగా ఉడికి ఉడకనిది ఇస్తున్నారని అన్నారు. గుడ్లు సైతం మురిగి పోయినవి నీసు వాసనతో ఉన్నవి ఇస్తున్నారని ఆస్పత్రి సిబ్బంది ముందు నిరసన వ్యక్తం చేశారు. బాలింతలకు మద్దతుగా పటాన్ చేరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ సంబంధిత సిబ్బందిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై స్పందించిన ఆస్పత్రి సూపరెండేంట్ శ్రీనివాస్ రెడ్డి విచారణ చేపట్టి తగిన చర్యలు చేపడతామని వెల్లదించారు. అనంతరం మాట్లాడుతూ ఫుడ్ కాంట్రాక్టర్ ను పిలిపించి తమ సిబ్బందిని సస్పెండ్ చేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. శానిటేషన్ విభాగంలో అనేక ఫిర్యాదులు అందాయని వెంటనే విచారణ చేసి చర్యలు చేపడుతామన్నారు.

# చివరి దశకు కుంభమేళ

**లక్నో,తెలంగాణ ముచ్చట్లు :**

ప్రయాగ్ రాజ్ కుంభమేళ ప్రస్తుతం భక్తజన సంద్రంగా మారింది. ప్రతి రోజు ఫిబ్రవరి 26న మహా శివరాత్రి వేళ చివరి షాహిస్నానం ఉండనుంది. ఈ క్రమంలో పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. అంతేకాకుండా.. త్రివేణి సంగమం పుణ్యస్నానాలకు వస్తున్న భక్తులకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా యూపీ సర్కారు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. 144 ఏళ్ల తర్వాత ఏర్పడిన కుంభమేళ కావడంతో భక్తులు ఎలాగైన పుణ్యస్నానాలు ఆచరించాలని ఆసక్తి చూపిస్తున్నారు.ఇదిలా ఉండగా.. ప్రస్తుతం కుంభమేళ చివరి దశకు చేరుకుంది. కుంభమేళకు ఇప్పటి వరకు దేశజనాభాలో సగం మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారని యూపీ సర్కారు ప్రకటించింది. అంతే కాకుండా.. ఈసారి కుంభమేళ దాదాపుగా.. 60 కోట్ల మంది దాటి పోయేందుకు కూడా ఆస్కారం ఉందని అధికారులు చెబుతున్నారుఈ క్రమంలో ప్రస్తుతం ప్రయాగ్ రాజ్ కు కుంభమేళకు ఎలాగైన వెళ్లి దర్శనం చేసుకొవాలని భక్తులు భావిస్తున్నారు. దీనికోసం ఇండియన్ రైల్వేస్ కోసం ప్రత్యేకంగా కుంభమేళకు రైళ్లను నడిపిస్తుంది. అంతే కాకుండా.. కుంభమేళ చివరి రెండు రోజుల్లో కూడా భారీగా రైళ్లను నడుపనున్నట్లు తెలిపింది.మరొవైపు.. కుంభమళలో ఇతర రైళ్లను నిలిపివేసినట్లు ఇండియన్ రైల్వేస్ ఒక ప్రకటన విడుదల చేసింది. మొత్తంగా భక్తులు ఎక్కడ కూడా ఇబ్బందులు పడకుండా.. అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. మొత్తండా ప్రయాగ్ రాజ్ కుంభమేళకు ఇప్పటి వరకు.. రాజకీయ ప్రముఖులతో పాటు, సెలబ్రీటీలు కూడా దర్శనాలకు పొటేత్తారు. మొత్తంగా కుంభమేళ షాహి స్నానాలకు మరో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో భారీగా భక్తులు తరలి వస్తున్నారు.

# సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

**మేడ్చల్, తెలంగాణముచ్చట్లు :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూంకుంట పురపాలక పరిధి పోతాయిపల్లిలో ఓ ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలింది. శామీర్‌పేట పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక మహంకాళి ఆలయం వద్ద తిగుళ్ల గోపాల్ అనే వ్యక్తి ఇంట్లో బిహార్‌కు చెందిన ముగ్గురు వ్యక్తులు అద్దెకు ఉంటున్నారు. సాయంత్రం వారు టీ కాచుకునే క్రమంలో.. ఒక్కసారిగా గ్యాస్ సిలిండర్ పేలింది. దీంతో ఇంట్లో నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. అదృష్టవశాత్తు ఎవరికీ గాయాలు కాలేదు.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in